SIVA LEELA VILASAMU

BY

Kuchimanchi Timma Kavi.

V. RAMASWAMY SASTRULU & Sons,

292, Esplanade
MADRAS.
323, Tondiarpet

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1-కి రూ
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు	...	0
భోగినీదండకము, బమ్మెర పోతరాజప్రణీతము		0
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0
డిటో గట్టుప్రభువుకృతము	...	0
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	...	0
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	...	0
అంబరీషోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు	...	0
రూపలి, రాజపుత్రస్త్రీసాహసప్రకథ, శ్రీ ఎ.మండ్ర నారాయణమూర్తిగారిది		0
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది	...	0
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు	...	1
నలచరిత్ర, ద్విపద	...	0
తిలకుగారి సెక్యూరిటీకేసు ఉపన్యాసములు	...	0
మదనమోహన మాళవ్యగారి జీవితము పంజాబుఅల్లరి	...	0
యజుర్వేదకథాసంగ్రహము	...	0
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీశతఘంటము, వేంకటరంగశాస్త్రికృతము	...	6
డిటో 3 వాల్యములు ,,	...	7
శ్రీవివేకానందవిజయము	...	1
ప్రాచీనదేశ చరిత్రలు	...	1
భారతరమణీమణులు	...	0
సంగ్రహరామాయణము, శ్రీ శేషాద్రిశర్మకృతము	...	0
శ్రీమహాభక్తవిజయము	...	4
సుశీల		0
హితోపదేశము, సులభశైలి	...	0
సంస్కృతనాటకకథలు, శ్రీ సీతారామశాస్త్రికృతము	...	1
దశకుమారచరిత్రము: ఎవమచింతల సంజీవరాయశాస్త్రికృతము	...	1
మదనకామరాజుకథలు, చక్కనికూర్పు	...	0
భోజకాళిదాసకథలు, 1-వ భాగము	...	0
దక్కనుపూర్వకథలు, శ్రీ సీతారామశాస్త్రికృతము	...	1
శ్రీగైక్వారుగారి ఉపన్యాసములు	...	0
మారటుకాంగ్రెస్సు ఉపన్యాసములు	...	0
శ్రీలాలాలజపతిరాయిజీవితము	...	0

శ్రీ ర స్తు.

శి వ లీ లా వి లా స ము.

కూచిమంచి తిమ్మకవికృతము.

చె న్న పు రి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచేఁ

ప్ర క టి త ము.

1921

All Rights Reserved.

Printed by
V. RAMASWAMY SASTRULU & SONS
at the "VAVILLA" PRESS
MADRAS—1921.

శ్రీరస్తు.

శివలీలావిలాసము.

ప్రథమాశ్వాసము.

ఇష్టదేవతాప్రార్థనము.



నగజాఘనస్తనవిస్ఫురత్వరసంకుమదైణనాభిపం
కాంకితవామితస్ఫుటభుజాంతరుఁ డిందుసుధాపయస్సదృ
గ్భానుతకీర్తిపీఠపురకుక్కుటలింగమహాప్రభుం డశే
షానతభక్తపాలనపరాయణుఁ డీవుత మా కభీష్టముల్. 1

క. మగనిసగమేన నెలకొని, ముగురంబలయందు నాదిమూలం బగుచున్
జగమేలుసర్వమంగళ, జగమే లిడుఁగాత మాకు సమ్యక్కరుణన్. 2

ఉ. శ్రీరమణీశమేశ్వరులఁ జిత్తమునం గదియించి భారతీ
సారసగర్భుల న్నిగుల సంస్తుతిఁ జేసి మతంగజాననున్
స[illegible]సఁ గొల్చి దెందులూరిసత్కులపావను లింగనార్యు నిం
పారఁ దలంచి మున్నిటిమహాకవుల న్భజియించి వేడుకన్. 3

కవివంశాభివర్ణనము.

సీ. కౌండిన్యగోత్రవిఖ్యాతుండఁ గూచిమంచ్యన్వయాంభోధిహిమకరుఁడ
గంగనమంత్రిశేఖరునకు నంగనామణి యగులచ్చమాంబకును సుతుఁడ
బహుకార్యనిర్వాణబంధురప్రతిభుండఁ గుక్కుటేశ్వరకృపాపూరలబ్ధ
సత్కవితామహాసామ్రాజ్యభారధౌరేయుఁడ బుధజనప్రియచరితుఁడ
తే. దెందులూరిలింగనారాధ్యదేశికేంద్ర, దత్తమాహేశ్వరాచార్యవృత్తిరతుఁడఁ
గందరాడఘనగ్రామమందిరుండఁ, దిమ్మకవిచంద్రుఁ డనుజగద్వినుతయశుఁడ. 4

సీ. ప్రౌఢిమై రుక్మిణీపరిణయంబును సింహశైలమాహాత్మ్యంబు నీలపెండ్లి
కథయును రాజశేఖరవిలాసంబును నచ్చతెనుంగు రామాయణంబు

సారంగధరనరేశ్వరచరిత్రంబు సప్తార్ణవసంగమమాహాత్మ్యకంబు
రసికజనమనోభిరామంబు లక్షణసారసంగ్రహమును సర్వపురస
తే. మంచితక్షేత్రకథనంబు మఱియుఁ బెక్కు, శతకదండకసత్కృతుల్ ప్రతిభఁగూర్చి
యుల్లమలరారఁ బార్వతీవల్లభునకు, భక్తి నర్పణఁ జేసినభవ్యమతిని. 5

వ. ఇట్టినేను మదభీష్టదైవతం బైనకుక్కుటేశ్వర శ్రీమన్మహాదేవునకు నంకితంబుగా మఱియు నొక్కప్రబంధంబు రచింపం దొడంగి. 6

షష్ఠ్యంతములు.

క. సర్గాపసర్గఫలదుని, సర్గునకుఁ భర్గునకుఁ బ్రశమితమహాంహో
వర్గునకు సూరినుతస, న్మార్గునకు మనోజ్ఞసానుమద్దుర్గునకున్. 7

క. అంభోజాసనముదసం, స్తంభునకున్ శంభునకు నుదంచితకరుణా
రంభున కఖిలావనసం, రంభునకున్ ముదితమానిరాడ్డింభునకున్. 8

క. సర్వసుపర్వకదంబక, పూర్వునకున్ శర్వునకును భుజబలలీలా
ఖర్వునకు శమితయమరా, ద్గర్వునకు మహోక్షరాజగంధర్వునకున్. 9

క. బాణాదిభక్తజనసం, త్రాణునకున్ స్థాణునకు నుదంచదుదన్వ
త్తూణునకు సరసిజేక్షణ, బాణునకున్ సత్యవాక్యపరిమాణునకున్. 10

క. సామజదానవదర్పవి, రామునకున్ సోమునకును రజతమహీభృ
ద్ధామునకుఁ గోటిదినకర, ధామునకు మహోగ్రసమరతలభీమునకున్. 11

క. పురదైతేయస్మరసం, హరునకు హరునకు నిరంతరాత్యంతదయా
పరునకుఁ బీతాపురమం, దిరునకు శ్రీకుక్కుటేశదేవవరునకున్. 12

వ. సమర్పణంబుగా నారచియింపం బూనినశివలీలావిలాసం బనుశృంగారరసప్రబంధంబునకుం గథావిధానం బెట్టిదనిన. 13

కథాప్రారంభము.

గీ. హస్తిపురమున నొక్కనాఁ డర్జునుండు, భీష్ముఁ గన్గొని మ్రొక్కి సంప్రీతిఁ బలికెఁ
దాత నిన్నొక్కపుణ్యకథాప్రసంగ, మడుగఁ గోరెదఁ గృపతోడ నానతిమ్ము.

క. నీ వెఱుఁగనిపుణ్యకథల్, క్ష్మావలయమునందు లేవుగద యైనన్
భావింపఁగ నఖిలజగ, త్పావని యగుగంగమహిమఁ బ్రతిథం జెప్పుమా. 15

ఆ. శివుఁడు గంగ నేల శిరమున నిడుకొనె, గంగ విష్ణుపాదకమలమున జ
నించు టెట్లు తాత నిక్కంబుగా నిది, తేఁటపడఁగ నాకుఁ దెలుపవలయు. 16

వ. అదియునుం గాక. 17

ఉ. కుండఁ గొండఱు జాలరికన్నె యనుచు, నెన్నుచుండుదు రమ్మాట యేర్పడంగ
వినఁ దలంచెద నమ్మహావేణి కీవు, కూర్మిఁ బట్టివిగద యసద్గుణకలాప. 18

ఉ. అనిన గాంగేయుఁ డప్పాండుతనయుఁ బలికె, వత్స నే మున్ను నారదువలన విన్న
తెఱఁగు నీకిప్పు డెలమితో నెఱుఁగఁ జేతు, నింపు దైవార విను మని యిట్టులనియె.

చ. మొదలఁ గమలగర్భుఁ డుదకంబుల సృజించి, వీర్య మందులోన విడిచె నది స
హస్రకరనిభప్రభాంచిత మై హిరణ్మయస్వరూప మైనయండ మయ్యె. 20

వ. ఆయ్యండంబునందుఁ జరాచరాత్మకం బైనసకలప్రపంచంబు సృజియించి వృద్ధిఁ
బొందింపుచుండె నంత. 21

గీ. మూషకాసురుఁ డనుసురద్వేషి యొకఁడు, దూఱి యయ్యండమున నొకతూటు వొడిచె
నందువలన మహోదకం బద్భుతంబు, మీఱఁ బెనువెల్లి యై చొచ్చి పాఱుచుండె.

క. అవెల్లి జగము లన్నియుఁ, వేవేగ ముంచి జంతువితతికి నెల్లన్
వావిరి నుపద్రవంబుం, గావింపుచు నున్న నిలకంఠుఁడు పేర్మిన్. 23

గీ. జగదుపద్రవశాంతికై తెగిలి మున్ను, కాలకూటంబుఁ గంఠభాగమున నిడ్డ
చందమున నమ్మహాంబునిర్ఝరము నెలమిఁ, దనజటాజూటవీథి నందముగఁ దాల్చె.

గీ. అపుడు గంగ మహేశుజటాగ్రవీథిఁ, బట్టఁజాలక యుప్పొంగి పైకిఁ బొరలి
ఘనతరంగిణి యై దూఱి కమలజాండ, వివరమునఁ బాఱె జగదుపద్రవము గాఁగ.

గీ. హరియు నయ్యెడ మూషకాసురు వధించి
తనపదాంగుష్ఠ మబ్బిలద్వారసరణి
నునిచి నీ రాఁచె నందుననుండి యూఁట
యించు కాలోపలికిఁ బ్రవహింపుచుండె. 26

వ. ఆప్రవాహంబు సకలభువనంబులఁ బవిత్రంబుగా గంగాభవాని యేకార్ణవం
బుగ జగంబు లన్నియు ముంచి లోజంతుకోటిజలచరంబులక్రియ మించి
చెలంగి పొంగి. 27

క. తనకెదు రెవ్వరు లే రని, మనుకొని గర్వాతిరేకమునఁ బలికినవ
వ్వనితారత్నముఁ గనుఁగొని, కినుక మదిం బెనఁగొనంగ గిరిశుఁడు పలికెన్. 28

గీ. ఆఁడుదానవు నీకిట్టు లబ్బురంపు, గర్వ మేటికి నాచేతఁ గమలసంభ
వాదులును మున్ను గర్వించి యడఁగి చనిరి, గర్వ మెంతటివారికిఁ గాదు సుమ్ము.

క. భూచక్రంబున కిప్పుడె, పే చని నీ వందు మత్స్యవిక్రయవృత్తిన్
బ్రాచుర్యంబుగ మనియెదు, నీచకులంబున జనించి నిలువుము చెలియా. 30

గీ. అనిన నలుకొంది గంగ యోయనఘచరిత, తప్పు సేసితి లోఁగి నీదయ దలిర్పఁ
గాచి రక్షించు మన్నదఁ గాఁక యుడఁగ, నిన్ను నెడఁబాసి క్షణమైన నిలువఁజాల.

క. నావుడు శంకరుఁ డిట్లను, నీ వటువలెఁ గొన్నినాళ్లు నిలిచినపిదపన్
దేవత లెన్నఁగ నిన్నున్, దేవిగఁ బెండ్లియాడి తెచ్చెద మఱలన్. 32

వ. అని పరమేశ్వరుం డానతిచ్చిన నట్లనె గంగాభవాని దాసకులకన్యాస్వరూపంబు ధరియించి భూలోకంబునకు వచ్చి పారావారతీరంబున మహేశ్వరుం గురించి తపం బాచరింపుచుండె నంత. 33

సీ. శంఖదేవుం డనుజాలరిగేస్తుండు తనబంధువుల దానుఁ దవిలి యొక్క-
నాఁడు దా నేలూరినగరంబునందుండి జలధికి వేఁటాడఁ జని యొకయెడఁ
దపము సేయుచు నున్నతరళాయతేక్షణఁ జిన్నికన్నియఁ జూచి చేరఁబోయి
తల్లి నీ వెవ్వరిదానవు కుల మెద్ది తలిదండ్రు లెవ్వారు కులము పేరు
గీ. నెద్దితప మేలచేసెద విచట నిట్లు, సరసిజానన నాకు నీచంద మెల్లఁ
దెలియఁజెప్పు మటన్న నక్కలికి మిన్న, యింపు దళుకొత్త నతనికి నిట్లు లనియె.

గీ. తండ్రి విను మేను గంగను దక్షుమారుఁడు
నన్ను నొకకారణమున దండంబులోన
నలిగి జాలారికన్నియ నై జనించు
మని శపించిన వచ్చి యిట్లుంటి జుమ్ము. 35

గీ. తల్లి యైనను విను మఱిఁ దండ్రి నైన, నీవె కా నింక నన్యుల నేనెఱుంగ
నెవ్విధంబున నాఁకెదొ హితముతోడ, ననినముద మంది యతఁ డిట్టు లనుచు బలికె.

గీ. అమ్మ నీ వేమిగోరిన నట్ల సేతుఁ, గలవు మాయింట సకలభాగ్యంబు లిపుడు
రమ్ము నాతోడ మాభవనమ్మునకును, జీవనప్రాయముగఁ జూతుఁ జెలియ నిన్ను. 37

క. రావమ్మ భువనపావని, రావె నాముద్దుబిడ్డ రావె లతాంగీ
రావే శుభఫలదాయిని, రావే జగదంబ యిపుడె రా నాతోడన్. 38

వ. అని యపుత్రకుండు గావునఁ బెన్నిధానంబు గన్నపేదచందంబున దైవంబు నాకిప్పు డిబ్బాలారత్నంబు నొసంగె నని పొంగి దానిం దోడ్కొని నిజగృహంబున కరిగి తనభార్య యగుచక్రమదేవి కప్పగించి నొసంగిన నవ్వధూరత్నంబు. 39

ఆ. పెరుఁగు బాలు జొన్నఁ బెల్లంబు నెయ్యి కొబ్బరి యనంటిపండ్లు పనసపండ్లు
పిండివంట లిక్షుఖండంబు లోరెంబు, ప్రీతి యొసఁగ నొసఁగి పెనుచుచుండె. 40

వ. అట్లు పెనుచుచున్నయెడ. 41

ఉ. అంగదముద్రికావలయహారలలాటిక లెమ్మెనెమ్మెయి
న్రంగులు గుల్కఁ గ్రొందగటునాడెపుఁబావడసొంపు నింప మే

ప్పులు గరగిల్లుటం దియ్యలు బాలిక నంఘ్రుల ఘల్లుఘల్లనఁగ
గంగ యమునంగులం గలసి కౌతుకలీలలఁ గ్రీడసేయుచుఁగా. 42

సీ. బొమ్మపెండ్లిండ్లు సొంపుగఁ జేసి సజ్జనగూటియాటల ననుంగులకుఁ బెట్టు
బలితంపుటపరంజిపంజరంబుల నిడి చిలుకబోంట్లకు మేఁత లెలమి నొసఁగు
నాడెంపు నెలతాలమేడలపై నిల్చి లీల నై తూఁగుటుయ్యాల నూఁగుఁ
బరువంపు సెత్తావివిరిబొండుమల్లెపం జాతులనిరత్తి ప్రోదిసేయు

గీ. బోటులను గూడి కిన్నరమీటు నింపు, నాటుకొలుపుచు జిలిబిలిపాట పాడు
వాలి దైవారఁ జెంగల్వకేళికులుల, నోలలాడుఁ జెలంగి యవ్వాలుగంటి, 43

వ. అట్లు క్రీడింపుచు దినదిన ప్రవర్ధమాన యగుచున్నంత. 44

సీ. నిద్దంపుసోగ పెన్నెరులు వేనలికంటె నెదఁ జిన్నిచన్నులు పదురలెత్తెఁ
గనుదోయి సరసిగ్గు గలికిచూపు లెసంగె నూనూఁగునూఁగారు గానవచ్చెఁ
దాళిమోవికిఁ గ్రొత్తతళుకుడాలు ఘటిల్లె జిలిబిలిపలుకుల మొలచె దీప్తి
నెమ్మొగంబున వింత నిగనిగజిగి పాల్చెఁ జిన్నారినగవులు చెంగలించె

గీ. నడలఁ గడలేని హొయరి పెంపు గడలుకొనియె, మెఱుఁగుచెక్కుల తళతళల్ దుఱఁగలించెఁ
గటిభరంబించుకించుక ఘనతఁ దాల్చెఁ, జెలికి లేజవ్వనము మేన పొలుచుటయును.

వ. అట్టి నవయౌవనారంభంబునఁ జీనిచీనాంబరానర్ఘమణివిభూషణసుగంధతాంబూలాదికంబులం దేజరిల్లుచుండె నంత. 46

సీ. నిరులకు మన్కియై చిరసుఖాకర మైన కైలాసశైలశృంగంబునందు
మహనీయతపనీయమయసముద్దీప్తినిశాకాంతమాణిక్యసౌధవీథి
నలువయు వెన్నుండు బలరిపుప్రముఖదిక్పతులును సనకాదియతివరులును
నందీశగుహగజాననభృంగిరిటివీరభద్రభైరవముఖప్రమథపతులు

గీ. దవిలి కొలువంగ గిరిరాజతనయఁ గూడి, యనుపమానర్ఘరత్నసింహాసనమున
నక్కజంబుగ నీవిమై నొక్కనాఁడు, హాళిఁ గొలువుండె రాజశేఖార్ధమౌళి. 47

వ. అయ్యవసరంబున. 48

సీ. మినువాక తెలినీరు నినిచినకుండికఁ బసిఁడిచాయలఁ గేరుపల్లజడలు
వెన్నెలనిగ్గును నెదచల్లునెమ్మేను చక్కనిస్ఫటికంపుజపసరంబు
గాలిసోఁకిన మ్రోయుకడిఁదికిన్నరవీణె యభినవమృదులకృష్ణాజినంబు
దట్టంపుగోపిచందనపుండ్రవల్లికల్ పసమించుకాషాయవసనములును

గీ. గలిగి భవభర్గ చంద్రశేఖర మహేశ, హర మహాదేవ సాంబ శంకర గిరీశ
యనుచు వేడుక నచ్చోటి కరుగుదెంచె, సాంగవిద్యావిదుం డైననారదుండు. 49

గీ. అట్లు పొగడెంచి ద్విజసంయమివరుండు, భక్తి దైవార నమ్మహాక్షేత్రభువినగరు
సొచ్చి హెచ్చినవేడుక అచ్చుపడఁగఁ, గేలుగవమోడ్చి యద్దేవిమ్రోల నిలిచి. 50

సీ. రాకేందునిభాశరమ్యగాత్రమువాని రమణీయఫణిభూషణమువానిఁ
గందర్పశతకోటిసుందరాకృతివాని డమరుత్రిశూలఖడ్గములవాని
సదమలదరహాససరసాననమువాని భసితాంగరాగవిభ్రమమువాని
సింధురాజినసమంచితనిచోళమువానిఁ గరుణాకటాక్షవీక్షణమువానిఁ
గీ. ప్రథితభువనోద్భుతోరువైభవమువాని, ఘనతరానందహృదయపంకజమువాని
సకలలోకాధిపతి యైనసాంబశివునిఁ, గనిరి మునివరాళి కన్నులకఱవుదీఱ. 51

క. అటువలెఁ బొడఁగని కేల్గవ, నిటలస్థలిఁ జేర్చి సంజనితకౌతుకవి
స్ఫుటదంతరంగుఁ డై య, జ్జటికులవల్లభుఁడు వాక్యచాతురి మెఱయన్. 52

సీ. భసితాంగరాగాయ భక్తానురాగాయ ఫాలేక్షణాయ తుభ్యం నమోస్తు
భర్మాద్రిచాపాయ భద్రేంద్రవాహాయ భయవిదూరాయ తుభ్యం నమోస్తు
భండనోద్దండాయ భానుప్రతాపాయ భవ్యరూపాయ తుభ్యం నమోస్తు
భరతప్రవీణాయ భవనాయితనగాయ భద్రప్రదాయ తుభ్యం నమోస్తు
గీ. భావభవసంహరాయ తుభ్యం నమోస్తు, భవసరన్నావికాయ తుభ్యం నమోస్తు
భద్రచర్మాంబరాయ తుభ్యం నమోస్తు, భారతీశార్చితాయ తుభ్యం నమోస్తు. 53

వ. అని నమస్కరించి వెండియు. 54

సీ. జయజయ కైలాసశైలనికేతన జయజయ దేవతాసార్వభౌమ
జయజయ గిరితనూజామనోంబుజభృంగ జయజయ దైవవేశ్యాభుజంగ
జయజయ నిగమాంతసముదయసంవేద్య జయజయ భువనరక్షాధురీణ
జయజయ జలజాతసంభవాండపిచండ జయజయ శాశ్వతైశ్వర్యధుర్య
గీ. జయపురందరహరివిరించనముఖాఖి, లామరస్తోమమకుటాంచలాంచితాబ్జ
రాగమాణిక్యరోచిర్విరాజమాన, చరణపంకేరుహద్వంద్వ జయమహేశ. 55

క. పరమేశ నిన్నుఁ బొగడఁగఁ, దరమే శేషునకు హరిపితామహబలసం
హరులకు సనకాదిమునీ, శ్వరులకు నొక్కింతయైన వర్ణింపంగన్. 56

సీ. మహిమ మీఱఁగ సర్వమంత్రరాజం బైనగాయత్రి కీవెపో నాయకుఁడవు
శ్రుతు 'లేకయేవరుద్రో నద్వితీయ' యంచనిశంబు నిన్నె కా వినుతిసేయుఁ
బ్రత్యహంబును 'శివాత్పరతరంనాస్తి' యంచలరస్మృతుల్ నిన్నె తెలుపుచుండుఁ
బురుషోత్తమఖ్యాతిఁ బరఁగువెన్నుఁడు వేయి రాజీవముల నిన్నె పూజసేయుఁ

గీ. ఇలజగత్ప్రాణుండు మొదలగుజంతువులకుఁ, బతి వగుటఁజేసి యీశ విశ్రుతము గాఁగ
బశుపతిసమాఖ్య చెల్లె నబ్బురము మీఱ, నిన్నుఁ గొనియాడ నెవ్వరు నేర్తు రభవ.

మ. కరికిన్ మర్కటకీటపోతమునకుం గాలాహికిన్ మూలపో
టరికిం జెంచుకొలంపుబత్తునకు వేడ్కన్ స్తోత్రసామ్రాజ్యము
స్థిరసౌఖ్యం బొనఁగూర్చి ప్రోచినకృపాసింధుండ వాహాభళీ
పరిమే యీహరికబ్జవేల్పుదొర లెంచ న్నీకు శ్రీకంధరా. 58

గీ. శ్వేతుఁడు మృకండుసూనుండుఁ బ్రేతనాథు
చేతఁ గడతేనియిడుమలఁ జిక్కి పొక్కి
నిన్ను శరణన్న జముఁ బడఁదన్ని వారి
కెన్నటికిఁ జావు లేకుండ నిడితి వభవ. 59

క. హరి తననయనాబ్జముతోఁ, దొరలఁగ నొకవేయివికచతోయజముల నీ
శిరమునఁ బూజించినఁ గని, యిరువుగ నాతనికిఁ జక్ర మిచ్చితివి గదా. 60

క. సురదనుజు లబ్ధిఁ దరువఁగ, గరళము ప్రభవించి జగము గాల్పఁగ దానిన్
సరగున గళమున నిడుకొని, పరిపాలించితివి గద ప్రపంచంబు శివా. 61

గీ. భైరవాకృతియును వీరభద్రమూర్తి, శరభసాళువరూపంబు సరవిఁ దాల్చి
నలినభవదక్షనారసింహులశిరంబు, లేపుమీఱంగఁ దునుమవె యీశ నీవు. 62

సీ. గడితంపుటపరంజిగట్టు సింగిణివిల్లు గాలిబోనపుఁదిండికాఁడు నారి
యీరేనుమేనుల నేపుచూపులకోరి యార్యాఁడుతునియలై యలరు వరద
మిరుదుగ మొగములదొర తేరుపూన్పతి పగటివేలుపు నేలబండికండ్లు
ప్రాఁబల్కుతుటుములు బలవారువంబులు తెరగట్టుమన్నియ తెగలుబంట్లు
గీ. గాఁగ దిగప్రోల్లబలితంపుఁగడిమిఁ గూల్చి, జగము నావడి యుడిపి నిశ్శంక నలరు
నీప్రభావంబు బుధులు వర్ణింపఁ గలరె, భానుశతకోటిసంకాశ పార్వతీశ. 63

సీ. పులికరాసంబును బూదిగంధంబును బుఱ్ఱుకకంచంబును బునుకపేర్లు
చిలువఱాసొమ్ములు చికిలిముమ్మొనవాలు కంకటికోడలేజింకకూన
పలుకుటందియలు చావంచనెమ్మొగములు మెట్టబిడారంబు వెట్టకన్ను
చేతికుత్తుక యాలపోతుపెక్కెంబును గ్రొన్నెలతలపువ్వు విన్నుదురము
గీ. గలిగి వెలుఁగొందు నీమూర్తిఁ దలఁపువందు, నిలిపి యేప్రొద్దుఁ గొలుతు నన్నేలమిఁ బ్రోవు
శత్రుబలభీమ దేవతాసార్వభౌమ, గిరిసుతానాథ నిఖిలనిర్జరసనాథ. 64

గీ. వేయినోళ్లను మఱి రెండువేలనాల్క, కలుగలుగుశేషునకునైన నలుమొగములఁ
బ్రోడకైనను దరమె ని న్నొగడ నింక, వేయునేటికి ననుఁ బ్రోవు విశ్వజనక. 65

గీ. అని నుతించుమునీంద్రుఁ గన్గొని శివుండు
సారకరుణామృతార్ద్రనిస్స్వాంతుఁ డగుచు
నుచితపీఠాంతరమునఁ గూర్చుండఁజేసి
కుశల మడిగి యతిమధురోక్తు లపచించె. 66

క. మునివర సకలజగంబులు, ననివారణముగ జరింతు వచట నచట నీ
కనుఁగొన్న వింత లెల్లను, వినుపింపుము మాకు వేడ్క విస్తరిలంగన్. 67

క. ఏయేజగములఁ జూచితి, వేయే దేశములు గంటి వేయే పురముల్
పాయక పొడఁగాంచితి విభు, డాయెడలం గలుగువార్త లచ్చుగఁ జెపుమా. 68

గీ. అనిన నారదుం డిట్లను నభవ సకల, భువనములఁ జూచుకొనుచు నేఁ బోయిపోయి
నవకుతూహలమహితమానసుఁడ నగుచు, భూతలమ్మున నెలూరిపురము గంటి. 69

సీ. బహురత్నవిరచితప్రాసాదములచేత రమణీయమణిగోపురములచేత
నిందిరాకరదివ్యమందిరంబులచేత సుకరకపోతపాలికలచేతఁ
దపనీయమయదేవతాధామములచేతఁ బటువజ్రసోపానపటలిచేత
భక్తశైలోన్నతప్రాకారములచేత దివిజేంద్రనీలవేదికలచేత
గీ. విపులపద్మాకరోద్యానసమితిచేత, గంధగజరాజధేనుసంఘములచేత
ధరణి సురముఖ్యసజ్జనోత్తములచేత, భవ్యగతిఁ బొల్చు నెలూరిపట్టణంబు. 70

చ. అసమశరోపమానసముదంచితవిగ్రహుఁ గంటి నందుఁ గ్రొ
మ్మిసిమిక డానిబంగరపుమించులమించుపిసాళి మేనిరుల్
రసికమనోంబుజంబులకు రాగము గూర్పఁ గొఱంతలేనిమే
ల్పస నలరారు నొక్కయెలఁబ్రాయపుజాలరికన్యకామణిన్. 71

ఉ. అన్నులమిన్నులం ద్రిభువనాంచితరూపవిలాససమాన్యలం
గన్నులఁ గంటిఁ గాని శశిఖండనమండన యెందు నేని న
క్కన్నియవంటిసోయగపుఁగల్కిఁ గనుంగొను టే నెఱుంగ నో
యన్న గణింప శక్యమె మహాహికి దానికడిందియందముల్. 72

ఉ. కొమ్మలు సాటిరో మరునికొమ్మకరంబునఁ గ్రాలుజాళువా
బొమ్మకుఁ గమ్మవింటినెఱిపోటరి క్రొవ్విరితోఁటలోని దా
నిమ్మకు నిమ్ముల న్వలచునిద్దపుసంపెఁగపూవుకొమ్మ కం
దమ్ముల కెల్ల నిక్కడ యనం దగు జాలరిముద్దుగుమ్మకున్. 73

చ. కులుకుమిటారిగబ్బిచనుగుబ్బలసౌరు జగాని గారవుం
దొలుకరికార్మెఱుంగుల నెడూర్కొనుకొప్పమిటారునిద్దపుం

గలికిపిసాళివాలు తెలిగన్నులతీరు గణింప మాయురే
యళి కలకంఠకంఠి కలరారునొయారులు దానికుద్దియే. 74

సీ. చిన్నారిజాబిల్లికన్నె గేదఁగిపువ్వు వెన్నెలతెలినిగ్గువన్నెలగని
తలుకుపుత్తడిబొమ్మ తొలుకరిక్రొమ్మించుతలిరుజొంపపుమావిపలుకుచిల్క
చక్కెరలప్పగొజ్జఁగినీటిపెనువాఁక కపురంపుబరిణె చెంగలువకొలను
వలపులదీవి జవాదినించినబావి కమ్మకస్తురిక్రోవి నిమ్మపండు

గీ. చికిలినిద్దంపుటద్దంబు పికిలిబెండు, మగువతలమిన్న వెలలేనిమానికంబు
జాఁగ నలరారు నయ్యొలనాగబాగు, దెలుప శక్యంబె యేలాటివలఁతికైన. 75

సీ. సతిమోమునకు నోడి గందమామ కృశించి వెలవెలనై బైట వ్రేఁగుచుండెఁ
జెలిక్రొమ్ముడికి నోడి తొలుకరిమబ్బులు నిలువెల్ల విసమూని మలలుపట్టె
సువిదపాలిండ్లకు నోడి బంగరుగిండ్లు కాఁకచే నుడుకుచుఁ గఱఁగఁబాఱెఁ
జేడికన్దోయికి నోడి జేడిసమీలు మిట్టిపాటున నేట బిట్టుపడియెఁ

గీ. దరుణినును జెక్కులకు నోడి దర్పణములు
మైల వాటిలఁ గొంతెఁ గన్నాసి యుండె
నేమిచెప్పుదు నఖిలలోకేశ నీకు
దానిసౌందర్య మెన్న నాతరము గాదు. 76

సీ. అలికులవేణి శైవలరోమవల్లరి సారసవదన కల్హారపాణి
కలహంసగామినికచ్ఛపచరణాగ్రమకరజంఘాలతశకులనయన
కలభోరుకాండకోకపయోధరద్వయసైకతజఘనకింజల్కరదన
కంబుకంధరవీచికావళియావర్తనాభికావిసరమృణాలబాహ

గీ. యగుచు భువనాభిరామవిఖ్యాతి నెపుడు, వెలయుచున్నట్టియాఘనవేణితోడ
గరుడగంధర్వయక్షకిన్నరనిలింప, భుజగగజగామినులు సాటి పోలఁ గలరె. 77

క. పొడవుగ నెగసి తలకన్నిని, పొడచూపి యదృశ్యమగుచుఁ బోవు మెఱుంగుల్
పడఁతుకనెమ్మొయిజిగి కెన, యిడఁగాఁ బోలవుగదయ్య యిందువతంసా. 78

సీ. ఇది కీలుజడ గాదు చదువుపల్కుహుమావజీరుని వాఁడికటారుగాని
యిది నెమ్మొగము గాదు కోదమతుమ్మెదనారివిలుకానియద్దంపుఁబలకగాని
యివి కటాక్షము లౌను చివురాకుబాకుసాధనుగానితూఁపుమొత్తములుగాని
యివి కుచంబులు గావు పూజిరానెఱజోదుమేలిబంగరుబొంగరాలుగాని

గీ. యిది వళుపుకెంపెదవి గాదు మదనభూప
కరవిరాజితపద్మరాగంబుగాని
యనుచు రసికాగ్రణులు దనయవయవములఁ
బొగడ నెగడొందు నార యాచిగురుఁబోఁడి. 79

సీ. కలికివాల్గన్నులఁ దిలకించి చూచిన వెడవింటిదొరబాణవృష్టి గురియుఁ
గులుకుచు జలిబిలి తెలినవ్వు నవ్వినఁ గమ్మగ ప్రసుమారమ్ము గ్రమ్ముఁ
దొరతొరక వెలయుముద్దులమాట లాడిన సొంపార చిత్తజుసోన చిలుకుఁ
బుడమిఁ జక్కఁగఁ జూచి యడుగిడి నడిచినఁ బలితంపుఁ గెంపురంగులు వెలుంగు
గీ. కచకుచకటిభరంబుచేఁ గొను వడఁక, నూత్నచామీకరామూల్యరత్నఘటిత
కాంచికాఘటికాఘణంఘణలు సెలఁగ, దాసకులవారి మురునిద్దపుఁగటారి.
ఉ. సుద్దులకేమి నాపలుకు సూనశరాంతకచిత్తగింపు మ
ముద్దియతళ్కుచూపతను మోహనశాతశిలీముఖంబుతో
నుద్దుకంగఁ బోయి మది నూహ యొనర్చఁగ నట్లు గానిచో
నద్దిర యెల్లవారిహృదయంబులఁ గాఁడి చనంగ నేర్చునే. 81
ఉ. అలతకూన యాలలన యాలవలీదళకోమలాంగి యా
లోలకురంగశాబకసులోచన యామదచంచరీకని
లాలక యాసమగ్రతుహినాంశుమనోజ్ఞముఖారవింద యా
పిలకచాశిరోగ్రమణి నీకుఁ దగుం బెఱమాట లేటికిన్. 82
గీ. గంగ యనుపేరు దన కెసఁగంగ భువన, మంగళాకృతిఁ జొల్చునయ్యంగనాల
లామఁ గనుఁగొంటివేని యోస్వామి నీకు, నిరుపమానందసంసిద్ధి దొరకుఁ జుమ్ము.
గీ. అని మునీంద్రుఁ డెఱింగింప నభవుఁ డపుడు, కొలువు చాలించి యెల్లవారలను బోవఁ
బనిచి తనలోడ రాఁ గోరుపర్వతాధి, రాజపుత్రిక నంతఃపురమున నిల్పి. 84
సీ. జడలు చిక్కులువాపి నడునెత్తి సిగవైచి తావిసంపెఁగపూలదండఁ జుట్టి
నిటలభాగమున సున్నవిబూదిరేఖయుఁ బూపకస్తురిచుక్కబొట్టు వెట్టి
పలువబంగరుకొలువలెవాటు గావించి మొలఁ బట్టుదట్టియమ్ముల బిగించి
నులిచిగాటెంపుమీసలు చక్క సవరించి బవిరిగడ్డము దీరువడఁగ దువ్వి
గీ. కేలఁ జారుకపాలంబు గీలుకొలిపి, మేన నవగంధసారంబు మెదిచి పూసి
గిలుకుపావలఁ దొడిగి యగ్గిరిశుఁ డప్పు, డతిమనోహరజంగమాకృతి ధరించె. 85
వ. అట్లు జగన్మోహనోదారజంగమాకారంబు ధరించి చనుదెంచి రేలూరి
మహానగరంబుఁ బ్రవేశించి తదంతికప్రదేశంబున నొక్కచోట. 86
మ. కనియె న్నలగలుండు బిల్వబదరీఖర్జూరజంబీరచం
దనమందారలవంగచూతలవలీనారంగభల్లాతకీ
పనసాశ్వత్థకపిత్థతాలవటరంభానారికేళాదికా
వనిజాతానిళభాసమానము సరోవాపీవృతోద్యానమున్. 87
సీ. కలకంఠకులకంఠకాకలీధ్వానము ల్చెలఁగి దిగ్వలయంబు చెవుడు పఱుప
శుకశారికాకదంబకమృదుస్వనములు జనుల కామోదంబు సంఘటింపఁ

ప్రమదనృత్యన్మత్తబర్హిణారావంబు లవిరతశ్రుతిపుటోత్సవ మొనర్ప
నవనవమకరందనందితేందిందిరగానము ల్చిరసుఖాకరము గాఁగ
తే. ఘనమరాళారవంబులు గ్రమ్ముకొనఁగ, బంధురసుగంధగంధిలగంధవాహ
శాబకము లోలి నధ్వశ్రమము దీర్ప, నతిమనోహరగతిఁ బొల్చె నవ్వనంబు. 88
వ. అందు. 89
సీ. తావులీనెడుగుజ్జుమావిమ్రాకులచెంతఁ బెనఁగొన్న గున్నసంపెఁగలపజ్జఁ
గపురంపుటనఁటిమోఁకలకంటిప్రాఁకిన పరువంపుద్రాక్షపందిరులక్రింద
గమగమవలచుచొక్కంపుగొజ్జఁగినీట నేటఁజక్కొరకడ నిరవుకొన్న
బలితంపుఁజెంగల్వబావులకేళివులఁ బన్నినచలువచప్పరమునీడ
గీ. నందముగఁ బొల్చుసిద్ధంపుఁజందమామ, యాలఁ గట్టినజాళువామేలితిన్నె
మీఁద మోదంబు దళుకొత్త మిక్కుటంపు, లీవిఁ గూర్చుండె జంగమదేవుఁ డపుడు.
వ. అయ్యవసరంబున. 91
సీ. కురులుచిక్కులు విప్పి కొప్పు విప్పుగ దిద్ది యసదుకస్తురిబొట్టు నొసలఁ బెట్టి
వలిపెచెంగావిపావడ చక్క సవరించి కలికిబంగరుచేలఁ గటి ఘటించి
చిలుఁగుపైఁటాణికంచెల గుబ్బలు బిగించి గడితంపువలిగమ్మగలప మలఁది
కలికికన్నులమించుకజ్జలంబు ధరించి యలరుసంపెఁగదండ లఱుత నించి
గీ. హారకేయూరకటకమంజీరకాంచి, కాంగుళీయకకర్ణపత్త్రాదివివిధ
మణివిభూషణనిర్మలఘృణులు వెలుఁగ, గంగశృంగారలీలావృతాంగి యగుచు.
గీ. నెచ్చెలులఁ గూడి వేడుక లచ్చుపడఁగ, నొచ్చె మొదవనిహాళిమైఁ బెచ్చుపెరిఁగి
పచ్చవిల్కానిమేటిరా లచ్చి యనఁగ, వచ్చి చెచ్చెర శృంగారవనము సొచ్చి. 93
క. చొచ్చి ఝుణంఝుణునినదస, ముచ్చయరంభాసమానమోహనకటకో
ద్యచ్చరణసరసిరుహ యై, విచ్చలవిడిఁ బూలుగోసె వెలఁదులు దానున్. 94
చ. చిలుకలఁ దోలి కోయిలలఁ జిందరవందరగాఁగ నేలికే
కుల బెదరించి తుమ్మెదల గుప్పునఁ బాఱ నడంచి యంచలం
గొలకులఁ బాసి జక్కవలకు న్నిలరాయిలుచూపి పూఁబొదల్
వలఁగొని దూఱి కప్పురపుసంతుల దాఁటి విహారలీలలన్. 95
గీ. కప్పురము రేఁచి లతికొనికొయు మూఁచి, పాదపము లెక్కి తియ్యనిపండ్లు మెక్కి
సరసగతి డాసి తావిక్రొవ్విరులు గోసి, చెలులు పుష్పాపచయకేళి సలిపి రోలి. 96
సీ. కనకాంగి నీనాసికకు జోక యగువీఁకఁ గనుపట్టుచున్నవి గంధఫలులు
శుకవాణి నీవాతెఱకు సాటి యగుపాటిఁ దనరారుచున్నవి దాసనములు
ముకురాస్య నీగుబ్బలకు నుద్ది యగుబుద్ధి నింపూనుచున్నవి యీడెపండ్లు
కలకంఠి నీనాభికకు సరి యగుమురిఁ బొలుపొందుచున్నవి పొన్నపూలు

గీ. ముగుద నీదంతములు కెన యగుదొరవన్న, మురువుఁ జూపుచు నున్నవి మొల్లమొగ్గ
లనుచు నన్యోన్యసరసోక్తు లాడుకొనుచు, ననలు గోసిరి సరసిజాననలు మొనసి.

ఉ. అప్పుడు జంగమేశ్వరుఁ డొయారము దద్దయు మీఱ వేడ్కతో
నుప్పున లేచి పాదములు గుత్తపుఁ బావలు మెట్టి లీల న
య్యొప్పులకుప్ప లున్నయెడ కుబ్బుల రారఁగఁ జేరి కోరికల్
చొప్పడ మ్రోల నిల్చి మదిఁ జొక్కుచు నబ్బురపాటు వాటిలన్. 98

సీ. చిన్నారి మోమునఁ జిలుగు చెమ్మటఁ గ్రమ్మఁ గొనబారు పువ్వులఁ గోయుదాని
గడితంపు లేయెండఁ గ్రాఁగిన నెమ్మేయి నీడల నందంద నిలుచుదానిఁ
దాతిపూఁబొదరిండ్ల దూఱుచో నడలి నక్రొమ్ముడి సవరించుకొనెడిదాని
గుత్తంపు వలిగబ్బి గుబ్బచన్నులమీఁద నలుకొన్న సరు లిమ్ముకొలుపుదాని
గీ. నీటు మీఱంగ జిలిబిలి పాటఁ బాడి, బోటులకు సంతసం బెదఁ బూచుదాని
వన్నియలకెల్ల మిన్నయై యున్నదానిఁ, జిన్నిప్రాయంపు జాలరికన్నెఁ గనియె.

చ. కని యొనలేని కూర్మి మదిఁ గ్రమ్మఁగ నమ్మగమిన్న మిన్నకా
మన నిజరాజ్యలక్ష్మి యగు మానిని డగ్గఱఁ జేరి కోరికల్
బెనఁగొన నార యీకలుకు బిత్తరి గుత్తపు నిండు గోఁగిటం
దనివిసనన్ సుఖింపక నితాంతలతాంతశరార్తి యారునే. 100

క. అన్నుల నెందఱి నేనియుఁ, గన్నులఁ జూచితిమి గాని గరుడాహిమరు
త్కిన్నరనరభామల నీ, కన్నెలతలమిన్నఁ బోలఁ గలరే యున్నన్. 101

గీ. సకియ నెమ్మోము పున్నమచందమామ, కలికి కన్నులు వాలుగగండుమీలు
పొలఁతి చనుగుబ్బ లపరంజిబొంగరాలు, తరుణి చెక్కులు మృదునవదర్పణములు.

గీ. కలికి పదియాఱువన్నె బంగరుసలాక, గావలయు నద్దిరా యట్లు గాక యున్న
నఖిలసంగపరిత్యాగు లైన యతుల, డెందములకైన నాస పుట్టింపఁ గలదె. 103

చ. పగడము బంధుజీవకముఁ బంకజరాగము దాసనంబు లేఁ
జిగురును బింబికాఫలముఁ జెందిరమున్ దిరమొప్పు నిప్పుడే
ముగుదుల మిన్న తియ్యనును మోవికి సాటి యటంచు నెంచఁగాఁ
దగదు గదా తగం దగవు దప్పి వచించుట దోసమే కదా. 104

చ. మొలక మిటారి గుబ్బలును ముద్దులు గారు మెఱుంగు చెక్కులుం
దళుకుపిసాళి చూపులును దమ్మివిరి న్నిరసించు మోము క్రొం
దొలుకరి మబ్బులం దెగడు దోరపుఁ గొప్పును గల్గి యొప్పు ని
క్కలికి యెలంతి జవ్వనము గన్నుల పండువ యయ్యె నద్దిరా. 105

సీ. గజనిమ్మపండులఁ గజిబిజి యొనరించి మాలూరఫలములఁ గెలిసేసి
తమ్మిమొగ్గల చోకొట్టమొల్ల సడలించి క్రొన్ననబంతులఁ జిన్నఁబుచ్చి
కరికుంభములఁ దిరస్కారంబు గావించి యుపరంజిగింజల నపహసించి
పొన్నకాయలసొగసు సన్నగిల్లఁగఁ జేసి జక్కవకవ నెకసక్కె మాడి
గీ. మేలిరతనంపుబలుబొంగరాలఁ దెగడి, కనకధాత్రీధరేంద్రశృంగములఁ గేరి
లీల నలరారు నార మే లీలతాంగి, కులుకుసిబ్బెపువలిగబ్బిగుబ్బదోయి. 106

గీ. బాలికామణిపెన్నెరుల్ బారెడేసి, చేడియలమిన్నకన్నులు చేరెడేసి
కలికివలిగబ్బిగుబ్బలు గాఁజెడేసి, చేసి నడుమేల మాయంబు సేసె నజుఁడు. 107

చ. నిలుకడఁ గన్నకొమ్మ యొఱఁగునిద్దపుఁబల్కుల నేర్చుకొన్న క్రొం
దళుకుపసిండిబొమ్మ సెలతావులు గాంచినమానికంబు చే
ష్టలుగల గుజ్జుమావి దిగఁ జాఱినసిర్మలచంద్రరేఖ యీ
యలికులవేణిసోయగ మయారె యొయారము లెందుఁ జెందునే. 108

ఉ. అద్దిర నాకు దీనిసెన రబ్బినఁ గొబ్బున గుబ్బదోయిఁ జే
కొద్దిగఁ బట్టి కౌఁగిటను గూర్చి నిగారపు మోవి సారెకు
నుద్దులు గొంచు మన్మథవినోదముల న్విహరింతుఁ గాని చో
నెద్దియు నా మనంబున కొకించుక కోరికఁ దీర్ప నేర్చునే. 109

క. అని పలుకుచు మెల్లన యా, వనితామణిఁ జేర నరిగి వలపులు నిగుడన్
మనసిజమదసంహితుఁ డి, ట్లనియెన్ మృదువచనరచన లలరారంగన్. 110

క. ఎవ్వతవు నీవు దవ్వుల, బువ్వులఁ గోయంగవచ్చి పొలుపారెదు తే
జవ్వనపు మేను గందఁగ, నివ్వనవీథిం జరింప నేమిటి కబలా. 111

క. కామునిఁ బూజ యొనర్పనొ, హైమవతీరమణునకు సమర్పణ యిడనో
గోముగఁ బాన్పలరింపనో, యేమిటికీ పూలు గోసె దిభరాడ్గమనా. 112

క. కొమ్మలను గూడి క్రొవ్విరి, కొమ్మలపై నిమ్ముమీఱఁ గూరిమిమరునా
అమ్ముల నెమ్మదిఁ ద్రిమ్మకు, తుమ్మెదలఁ గలంచె దిట్లు దోసము గాదే. 113

క. చెంగల్వలు వలెనో గొజ్జెంగలు గావలెనో మంచిచేమంతులు సం
పెంగలు వలెనో తెచ్చెద, శృంగారవతీలలామ చెపుమా నాకున్. 114

క. కొమ్మా కొమ్మా యిదె విరి, కొమ్మ కరమ్మలసి సొలసి కోసితి నీకై
రమ్మా పూఁబొదరిండ్లకు, నిమ్మారుఁగ మఱియుఁ గోసి యిచ్చెద నచటన్. 115

క. జిలిబిలిచెమ్మట మోమున, బలుముకొనం బొదలవింట నలసెద వేలా
వెలిపూసురటి న్విసరెద, నిలుమా యొక్కింతసేపు నీరజవదనా. 116

క. నను లాఁతివానిగా నె, మ్మనమునఁ దలఁపంగఁ జనదు మానిని వేడ్కన్

ననుగన్నరంపువిడె మిది, గొనుమా యనుమాన ముడిగి కువలయనయనా. 117

వ. అనిన నేమియు మాటాడక గంగ యూరకుండినఁ దత్సఖీజనంబు లజ్జంగమ
జ్యం గనుంగొని యిట్లనిరి. 118

క. ఎవ్వఁడవు రోరి నీ విప్పు, డివ్విధమున నాము మీటి రేఁతమ వనిం
బువ్వులఁ గోయుచు మెలఁగెదు, జవ్వనులం జెనకి పొదువఁ జాగితివి భళీ. 119

క. ఏరా గారా మారఁగ, నారాటం బెత్తి హ త్తి యబలలఁ జెనకన్
మేరా తీరా యూరక, పోరా పోరాము లుడిగి పొమ్మిటకైనన్. 120

వ. అనిన వారివచనంబులు సరకుఁగొనక వెండియు జంగమేశ్వరుండు గంగం
గనుంగొని. 121

గీ. పువ్వుబంతు లొసఁగవే పువ్వుఁబోఁడి, చిగురుటాకైన నీఁగదే చిగురుఁబోఁడి
దండఁ గూరిచి యిడుము వేదండయాన, యనుచు మెల్లనె నర్మోక్తు లాడుకొనుచు.

సీ. కిన్నెర మీటి కన్గిటి సన్నలు సేయుఁ బకపక నగి యేలపదముఁ బాడుఁ
గెంగేలలాంతంబు గిరగిరఁ ద్రిప్పు లోఁ జొక్కుచు వెడవెడ మొక్కు మొక్కు
లింగ లింగ యటంచుఁ జెంగున దాఁటు మీసలు గీటు గడ్డంబుఁ జక్కఁదువ్వుఁ
గులుకుచు జిలిబిలిపలుకులఁ జెప్పు గామిడి యయి పైఁటకొంగు గొడిసి తీయుఁ

గీ. దివిరి బలిమాలి దిక్కులు దిరిగి చూచు, నవలి కరుగుచోఁ ద్రోవ కడ్డపడి నిలుచు
వలపు మీఱంగఁ జెలిమురుల్ గొలుపుకొనుచుఁ, గోడెప్రాయంపుజంగమకులవిభుండు.

క. క్రొమ్మావికొమ్మచివురదె, కొమ్మా కెంగేల నందుకొమ్మా యని పూం
లమ్మాడుఁ జిలుగుపయ్యెదఁ, గ్రమ్మినవలిగుబ్బదోయిఁ గనుఁగొను వేడ్కన్. 124

వ. ఇత్తెఱంగున హొరంగునం జెలంగి మెలంగుజంగమపుంగవుం గనుంగొని యంగనా
మణు లిట్లనిరి. 125

క. మున్నెప్పుడుఁ గొమ్మలతో, నెన్నిక గాఁ దిరిగినాఁడ వేమి బళా మేల్
కన్నెలవెంబడిఁ బడి కడు, మున్నటిశీల మెలఁగె దిట్లు మోసంబు గదా. 126

క. కొంచక మున్నెందటి భ్రమ, యించితివి గదా చెలంగి యీవేసమునన్
మంచిది సిదత్తరము లో, కించుక మారాడల సాగ వే లామాటల్. 127

సీ. కరతాళగతు లెసంగఁగఁ దందనా ల్పాడి చొక్కుచుఁ జిందులు ద్రొక్కెదేమి
కిలకిల నగుచుఁ గన్గిట సన్నలు సేసి వలిపువ్వుఁబోఁదలఁ బిలిచెదేమి
గరువంపుఁజిన్నరాగము దీసి యబ్బురపాటుగాఁ గిన్నెర మీటెదేమి
చెలరేఁగి గురవప్ప శివ యంచు నటువలె వెడవెడ గంతుల వేసెదేమి

గీ. కడిఁదియొయ్యార మేపార నడరి మంచి, విరులబంతులఁ దెమ్మని వేఁడెదేమి
జోగు లెచ్చట యిల్లాలిజోటు లెచట, కానిబుద్ధులు మాని వేగంబె చనుము.

క. జ్ఞానిని జంగము లేఁడా, ననబోఁడుల నీసడించి నగుచుం గన్యా
జనచూడారత్నంబుం, గనుఁగొని వెండియును జేర్పఁ గదురఁగఁ బలికెన్. 129

ఉ. అంగన నిన్నుఁ గంటి నెఱియం గనుపండువుగాఁగ నేఁడు నీ
బంగరుబొంగరాల కెనవచ్చుమిటారపుగబ్బిగుబ్బ లా
ప్యాంగఁగఁ గౌఁగిలించి వలపుల్ దలుకొత్త సుఖింపఁ జేయవే
జంగమవారిపాపఁడ భుజంగకలాపమనోజ్ఞభూషుఁడన్. 130

క. వెండియుఁ బైఁడియు నారయుడఁ, గొండలవలె నుండు మెండుకొని యెప్పుడు నో
యండజగామిని చూడ న,ఖండమహోన్నతవిభూతిఁ గలవాఁడఁ జుమీ. 131

గీ. ఎంతకన్నను నీడక న్నెఱుఁగకుండ, గరిమ నుండుదుఁ దలపువ్వు గందకుండ
నెలఁత నన్నేలు చిరసుఖాన్వితునిఁజేసి, నిన్ను నేప్రొద్దుఁ దలమీఁద నిలుపుకొందు.

గీ. అంబుజాక్షి కుబేరునియంతవాఁడు
బలియుఁ డొక్కఁడు చెలికాఁడు గలఁడు నాకు
మఱియుఁ దఱలనిసిరి గలనెఱ యనుంగు
గలఁడు గద నాకు బ్రహ్మను గన్నవాఁడు. 133

క. మేనెల్లఁ దెల్లఁబాఱెను, గానంబడ దిప్పు డొక్కకన్నులకంబుల్
జానరవిజడలుకంటెన్, జానరో నినుఁ గోరి పైదొసంగులు పడుటన్. 134

గీ. అన్న మెన్నఁడు నెఱుఁగ నీచాయఁ గన్న, దెఱవ వెఱతును మంటచేఁ దెఱలుచుండు
మేను సగమయ్యెఁ గుత్తుకలోని చేఁదు, వదల దలివేణి నీమీఁదివలపుకతన. 135

క. పులికిని భూతంబునకున్, బలితపుమత్తేభమునకుఁ బాముకు నెదలోఁ
దలఁకక తిరిగెద నెప్పుడుఁ, బోలఁతి నీమీఁదివలపు పోరిఁ బోరిఁ బెరయన్. 136

శా. రావే మత్తచకోరచారునయనా రావే జగన్మోహినీ
రావే రాజమరాళికాగమనా రావే లతాంగీమణీ
రావే పూర్ణసుధామయూఖవదనా రావే మిళిందాలకా
నావెంటన్ అతికౌగృహంబునకుఁ గందర్పాహవక్రీడకున్. 137

క. మారుని నేమును గెలిచితి, వైరము దీర్పంగఁ బూని వాఁ డిపు డెదిరెన్
హా రమణీరతిరమణుని, మారమణీ నన్ను రతుల నలరింపఁగదే. 138

సీ. కొమ్మకొమ్మని కమ్మకెమ్మోవి పానకం బిమ్మెతోఁ గ్రోలంగ నియ్యరాదె
తళతళల్ దులకించుతెలుసువాల్గన్నుల సొంపార మోమెత్తి చూడరాదె
నిక్కుచక్కనిగుబ్బ లక్కునఁ గదియించి బిగియారఁ గౌఁగిటఁ బెనచరాదె
ఘనజఘనస్థలఘటితనీవీబంధ మెడలించి మరుకేళి నెనయరాదె

గీ. చిల్కచిల్కనఁ జేసియుత్త చిలుకఁ బలికి
పలుకఁగారాదె సిగ్గు నిప్పచ్చరముగఁ
జెలులటుపల్కఁ దలఁపున నిలుపఁబోక
మానినీమణి తమిఁ దీర్చి మనుపు మిపుడు. 139

క. అగ్గలపువలపుసొలపుల, బెగ్గలి నిను వేఁడుకొనెదఁ బ్రియమారఁగ నన్
బిగ్గఁ గవుంగిటఁ గూర్పవె, సిగ్గెల్లను వీడనాడి చిగురుంబోఁడీ. 140

క. నన్నన్యుఁగాఁ దెన్నక, సన్నకసన్నగను గోర్కె సమకూర్పవె నీ
కన్నెఱికపుమున్నెఱికపు, మున్నెఱికలు సూపనేల ముద్దులబాలా. 141

వ. అని యనేకప్రకారంబులఁ బ్రార్థించిన నమ్మించుఁబోఁడి యించుక తల వంచి
యూరకున్న సంగడికత్తియ లజ్జంగమేశ్వరున కిట్లనిరి. 142

క. జంగమదేవర వని యొక, భంగిం దాఁగితివి గాక పాపురె నిన్నున్
భంగించి పోఁడఁ దఱుమవె, లొంగక మఱియొక్కరైన లోకం బెఱుఁగున్. 143

క. అఱమఱ లేటికి మాతో, మఱిమఱిఁ గొఱగాని వెడఁగుమాటలు వలుకన్
వెఱవవు మంచిదె మాచే, నెఱిఁగెదుగద యింక నిపు డహీనగుణాంకా. 144

చ. సరిసరి మంచిజాణవె విచారమిఁకేటికి నన్యకామినీ
సురతవిహారలంపటతఁ జొక్కుచు మేలము లాడవచ్చె నీ
తరణి మెలంగుచుండుటకుఁ గాదనువారలు లేరు ధాత్రిపై
హరిహరి యింతదుండగపుటాటలఁ గంటిమె యెందు నేనియున్. 145

క. తిరుసుకదినునీ వెంతర, కర మరుదుగ నెదుటఁ గన్న గలవాఁ డైనం
దరలి చనగలఁడె మాతో, విరసించి యహాహా కడిందివింతలు పుట్టెన్. 146

క. కావరమున మాచెలిపై, నీవిధమునఁ గన్నువేసి యేలవించెద వో
మావారు విన్న జంగమ, దేవర నను కొన్ననీకుఁ దిప్పలు రావే. 147

వ. అనిన నజ్జోగిరాయండు వారల కిట్లనియె. 148

మ. పలుచందంబుల వేఁడుకొన్న నకటా బాలామణిం గూర్పకే
చల మారం గలఁగిం(హిం)పఁజూచితిరి వాచాలత్వము ల్మీఱ నె
చ్చెలు లిట్లందఱు మీరు గల్గుటకు రాజీవాననుం గంతువా
లలరుందూపులపాలఁ బోనిడెదరా హో యెంతగయ్యాళులే. 149

మ. కలకంఠంబులు శారికల్ శుకములుం గాదంబముల్ భృంగముల్
బలము ల్తోడుగ వెంట నంటి కొలువన్ బాలానిలంబు ల్కలం
కులఁ జాఁ బంకజవైరి మింట వెలుఁగం గోయంచుఁ బెల్లార్చి మీ
కలకంఠీమణిపై మరుం డెదురుచోఁ గాపాడఁగా నేర్తురే. 150

వ. అని పలికి వెండియుఁ గంగం గనుంగొని. 151

క. ఉన్నవిధంబున వేఁడిన, సన్నుత నన్నుఁ గనుఁగొనక సముకూర్చక యా
మిన్నంది పొంగి పొరలెద, వన్నన్న గణింప బల్లయాళివి గదవే. 152

క. తాఱుచుఁ బూపొదలెల్లను, దూఱుచు బలితంపుఁజెట్లతుది కెక్కి వడిం
జాఱుచుఁ బెద్దలయానతి, మీఱుచు విహరింప నీకు మేరయె చెపుమా. 153

క. పలుమఱుఁ బతిమాలిన లోఁ, గలఁక వహించుకొని లోఁతు గనఁబడని క్రీ
మఱలఁ బెట్టెదు నీకు, న్నిలువెల్ల విషంబు గదవె నీరజగంధీ. 154

క. విను విను నాపలు కిప్పుడు, వనజాతముఖీలలామ వాలెము నాతోఁ
బెనఁగొనఁగఁ జనిన నవ్వుల, ననిశము భంగములపాల వడలెదవు సుమీ. 155

గీ. అనినఁ జెలువవ్వు లోలోన నడచుకొనుచు, గంగ తనతప్పు క్రొవ్వాడికలికి మాపు
లతనువిరిగల్వతూపులై యతని కాఁడ, నింపు దీపింప మెల్లన నిట్టు లనియె. 156

క. భళిభళి సర్వజ్ఞుఁడవే, పలుకుల కింకేమి లాఁతిపశువుల వెంటన్
వలఁగొని తిరిగెడునిన్ను, యిలఁ గాదనువారు లేరె యింతటివారున్. 157

గీ. పరసతీలోలుఁడవు నీవు బాలి మీఱ, నచలసంస్థితి సానుల నంటి తిరుగఁ
జెల్లుగా కిట్టులిల్లాండ్రఁ జేరి మెలఁగఁ, జనునె నీ నెయ్య మికఁ జాలు చాలు పొమ్ము.

గీ. అని పలుకుచున్నచోఁ జెలు లద్ధిరయ్య, జోలె జంగంబు నీ కింత జోలి యేల
నరి భళా సత్పదద రయం చరిదిహౌ యటలు, గదురఁ జనుదెంచి రిండ్లకు గంగఁగూడి.

క. అత్తఱి జంగమరాయఁడు, చిత్తమున తత్తరముఁ జెందఁ జిడిముడిపడుచున్
బిత్తరిహొయలెదఁ బెనఁగొన, మొత్తంబాటూని చనియె మెల్లనఁ బురికిన్.

వ. చని యొక్కవివిక్తదేవతాగారంబున నుపవిష్టుండై యుండె నని సవ్యసాచికి గాం
గేయుం డెఱింగించిన నతం డతని నవ్వలికథావిధానం బెట్లని యడుగుటయును.

ఆశ్వాసాంతము.

మ. శరదిందూపమదేహ నిర్జితవిపక్షవ్యూహ కైలాసభూ
ధరశృంగాటకగేహ దీనజనసంత్రాణామితోత్సాహ భా
స్వరగోవల్లభవాహ పర్వతసుతాసంభోగకేళీకళా
నిరతాభ్యంచితమోహ సారబలనిర్ణిద్రాగ్రబాహార్గళా. 162

క. కరుణావరుణాలయ గిరి, శరణా శరణాగతార్తజనఘనభయసం
హరణా తరుణాభామృత, కిరణాభరణా సమగ్రకీర్తిస్ఫురణా. 163

మాలిని. పురదనుజవిభంగా భూషితోద్యద్భుజంగా
సురుచిరధవళాంగా సూరిచేతోబ్జభృంగా
కరకలితకురంగా కాంతగంగోత్తమాంగా
తరణిశశిధరాంగా దైవవేశ్యాభుజంగా. 164

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధ సరసకవితా సామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్త్రి సకలసంస్కృతాంధ్రలక్షణకళాకౌశలాభిరామ తిమ్మకవి సార్వభౌమప్రణీతం బైనశివలీలావిలాసం బనుశృంగారరసప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

రాజితగుణసంగా
ఘోరాఘతమఃపతంగ కుతలశతాంగా
తారేశహీరనారద
హీరాభశుభాంగ కుక్కుటేశ్వరలింగా. 1

వ. అవధరింపుము పాండునృపాలనందనునకు గంగానందనుం డిట్లని చెప్పం దొడంగె నట్లు శాంబరి జంగమేశ్వరుండు వివిక్తదేవతాగారంబున వసియించి యున్న సమయంబున. 2

గీ. సకలలోకాధిపతి యైనశంకరుండు, గంగకై బిట్టు వంతలఁ గలఁగుచుండెఁ
బగలు సేయుట తగదని పరచె ననఁగఁ, గమలహితుఁ డస్తశైలశృంగమునఁ జేరె.

గీ. కాలకంఠుఁడును జాలారికన్నె తనకు, నబ్బ దని యుబ్బి తాండవం బాడుచున్నఁ
జెదలఁ బర్వినకెంజాయజడ లనంగ, నంబరస్థలి సాంధ్యరాగంబు మెఱసె. 4

గీ. చిగురువిల్కాఁడు దనతొంటిపగఁ దలంచి
విశ్వరూపంబు దాల్చి కోవెలలు నళులు
గ్రమ్ముకొని కొల్వఁ జంద్రశేఖరునిమీఁదఁ
గడఁగి దండెత్తె ననఁగఁ జీఁకటులు పర్వె. 5

క. సురలపు డంబరకేశుని, శిరమునఁ బూజించుచున్నఁ జెన్నారెడు క్రొం
బరువంపు బొండుమల్లియ, విరు లనఁ దారకలు గగనవీథి మెఱసెన్. 6

క. హరునకు గంగకుఁ బెండిలి, సరగున నగు నని నిలింపసతు లారతు లీ
గరములఁ బట్టిన మేల్బంగరుపళ్లెం బనఁగఁ దుహినకరుఁ డుదయించెన్. 7

గీ. భవుఁడు జాలారికన్నెకై బడల నొడలి, విరహపరితాపజనితపాండురమరీచు
లబ్బురంబుగ జగములఁ బ్రబ్బె ననఁగఁ, బండువెన్నెల తెల్లిద నిండుకొనియె.

ఉ. జంగమరాయఁ డయ్యెడల జాలరిలేమ రయోయి యార మాత్మ వే
ధంగుల నెంచి దర్పకుని బారికి బిట్టు చలించి యార్త సా

రంగవిలోచనామణిపరాభవన న్నిగురించి యేగుచో
బంగరుపైఁటకొం గొడిసిపట్టి పెనంగక పోవనిచ్చితిన్.

ఉ. గద్దరిబోటికత్తియలు గ్రమ్మి నయమ్ముగఁ బెక్కులాగులన్
సద్దులు సేయఁగా భ్రమసి జంటఁ బెనంగఁగ నేరనైతి వే
సుద్దులకేమి యీపలువజోటులపంతము దీఱె నేఁడు నా
బుద్ధికి మోస మయ్యెఁ గద బూమెలగీములు వాములోచనల్. 10

చ. మరుఁడు విరోధి చంద్రుఁడును మందసమీరుఁడు నేల నిల్వ రీ
పరభృతశారికానికరబర్హిమరాళశుకీమధువ్రతో
త్కరములు నాకు భూతములు కంజముఖీమణి బల్గయాళి హా
హారిహారి యింక నీసరసిజాంబకబాధల నెట్లు దాళుదున్. 11

ఉ. ఏగతిఁ దాళువాఁడ నిఁక నెవ్వరి నేక్రియ వేఁడువాఁడ న
బ్జా గిరి నింక నెందు సులభంబుగఁ గన్గొనువాఁడ నెట్లు పై
వేఁగినదాళిఁ దాకువెడవిల్తునితూపుల నోర్చువాఁడ నా
హా గురులింగ దానిహొయ లాత్మఁ దలంచిన గుండె ఝల్లనున్. 12

ఉ. హా వికచారవిందముఖి హా మదమత్తమరాళగామినీ
హా విబుధేంద్రనీలరుచిరాలకజాలక హా విలాసినీ
హా వరవర్ణినీజనశిఖాగ్రమణీ రమణీ ననుం గదున్
భావభవప్రసూనశరబాధల కగ్గముసేసి యేగితే. 13

క. చిరసుఖదాయిని యని నిను, నిరవొప్పఁగ వేఁడుకొనిన నిటు భంగములం
బెరయించి లోఁతు చూపక, దరిఁ జేర్పక సుళ్లఁ బెట్టఁ దగునే గంగా. 14

క. నీకరుణామృతధారా, శీకరములఁ బైనఁ జిల్క చెచ్చెరఁ దాపో
ద్రేకము చల్లార్పం గదె, రాకాహిమధామసమతరంగా గంగా. 15

వ. అని మఱియు విరహావేశంబున. 16

ఉ. ఎక్కడ నల్కుడైన జలకేతుఁడు వచ్చె నటంచు లేచి న
ల్దిక్కులు సూచి కానియెడ దీనత నుస్సురటంచు సూర్చు నే
చక్కట నెద్ది గన్గొనినఁ జాన శుభాకృతిగాఁ దలంచు హా
చక్కరబొమ్మ యంచుఁ బలుచందములం బలవించు సారెకున్. 17

ఉ. కన్నులు మూయుఁ ద్రుళ్లిపడి గ్రక్కున దిక్కులు సూచు నూరకే
సన్నలు సేయుఁ బైఁ బలుకుఁ జయ్యన నవ్వులఁ ద్రోయు మింటిపై
వెన్నెలఁగాయుచందురుని వేఁడికిఁ దాఁ బెడఁబాయు నద్దిరా
చిన్నలజంగమప్రభుని చిత్తవికారము లెన్నఁ జిత్రముల్. 18

క. అళికీరశారికాపిక, కలహంసమయూరకోకకలరవకురలీ
కలరవముల కులికిపడుం, జలిమలయుల్లుండు గుండె ఝల్లని లీలన్. 19

వ. మఱియును. 20

క. మదసాదానకులాంబుజ, వదనామణికొఱకు నేను వందురఁ బోవి
కదనా యిటులేపఁగ నళి, గద నాచే నైనతొంటికత మఱచితివా. 21

గీ. మొదల నిలమీఁదఁ బడఁదన్ని పిదప వాద
రించి తలనుంచుకొనుటకు మంచికెక్క
వౌ గురుద్రోహి వగుచెల్ల నగపడంగ
నన్ను బన్నంబుఁ బొందింపఁ జన్నె చంద్ర. 22

వ. అని బహుప్రకారంబుల మనోవికారంబులం బొరలుచుండె నంత నిక్కడ. 23

గీ. గంగముద్దుగుఱ్ఱఁడు సాజంగమయ్య, చాలువుమదిసెంచి వలపులు చెంగలించి
యంగభవశాతమార్గణాయకపరంప, రావికంపితహృదయరాజీవ యగుచు. 24

చ. కళవళపాటుతో నులకకంకటిపై మెయిఁ జేర్చి తద్దయున్
సొలయుచు హావిమానికప్రసూనములు వే సడలించి వైచి యూ
ర్పులు నిగుడించుచుం జెలిమిబోటులకెట్టు సళించుచుం గడున్
వలపులవెచ్చ హెచ్చ మదవారణయాన మదిం జలించుచున్. 25

క. చిలుకలు న్వంచలు రొదలుచుఁ, బిలిచిన మాటాడ నోడి బెగ్గలుచు మదిం
గలఁగుచుఁ బండుచు లేచుచు, బలవించుచు వగలఁ బొగిలి బాములఁ బడుచున్.

మ. తలయూఁచుం దనలోనఁ దానె నగుఁ జెంతం జేరఁగానిక నె
చ్చెలులం దిట్టుఁ గనుంగవం బడిబడిం జిప్పిల్లుబాష్పాంబువుల్
తెలివారుం గొనగోళ్లమీటుఁ బొగలున్ దివ్యప్రతాపోజ్వల
జ్జలజాతాంబకశాతమార్గవిశిఖస్ఫారానలజ్వాలలన్. 27

వ. ఇట్లు విరాళిం గ్రాలుచుండి మఱియుం దనలోన. 28

ఉ. ఏటికిఁ బుట్టుదొంపునకు నేఁగితి నేఁగిన నందు నీటునం
బాటిలుచున్నకొందలిరుఁబ్రాయపుజంగము నేలఁ గంటి న
మ్మేటి నటు ల్గనుంగొని తమిం గవగూడక యేలవచ్చితిన్
బూటకపుంబొలంతుకలు బూమెలఁ బన్ని రిఁకేమి సేయుదున్. 29

వ. అని జంగమేశ్వరుం గురించి యిట్లనియె. 30

గీ. చిగురువిల్కాని గెల్చు సాసొగసుకాఁడు, లీలమై వచ్చి న న్బతిమాలుకొనిన
బేలనై రోలఁ బొమ్మంటి జాలిమాలి, చెల్లఁబో నింక నే నేమి సేయుదాన. 31

ఉ. అక్కట గబ్బిగుబ్బగవ నక్కునఁ జేర్చి కవుంగిలించి క్రొం
జక్కెరమోవిపానకము సారెకుఁ జాల నొసంగి వానితోఁ
జక్కెరవింటిమేల్పురుడుసంగరలీలనుఖింపకున్నచో
గ్రక్కున నాకు నీసుమశరప్రదరానలతాప మారునే. 32

ఉ. కిన్నెర మీటుచు న్నగలఁ గేరి యలంతిగఁ బాటఁ బాడుచున్
సన్నలు సేయుచు న్నగవుచన్నులపైఁ గనువేసి డాయుచున్
సన్నక నన్నుఁ బూఁబొదలచాయకు రమ్మని వేఁడునీహొయల్
గన్నులఁ గట్టినట్టు లగుగద్దరిజంగమరాయసారెకున్. 33

ఉ. ఇందునిభాననామణుల నెందఱి నెందఱి మాన్భ్రమించి శ్రీ
నందనుఁ బాఱఁద్రోచితివి నన్నటుల న్వలయించి నెమ్మదిం
గొందల మందఁజేసి యెటకో చనుదెంచితి నీతుటారపుం
జంద మెఱుంగనైతిఁగద జంగమరాయ సతీమనోహరా. 34

క. మారాశుగశుకమధులి, ట్పారావతపికమరాళబర్హిమరున్ని
హారాంశులసడి కళికెద, రారా నన్ బ్రేమ నేలరా రభసమునన్. 35

గీ. పూలు పన్నీరు గందంబుఁ బోఁక లాకు
లనఁటిపండులుఁ జక్కెర యగరుఁ గప్పు
రంబుఁ గస్తురిఁ గూర్చి యర్చన లొనర్తు
రార వైళంబ జంగమరాయ యిపుడు. 36

వ. అని పగలం బొగులుచున్నమగువం గనుంగొని సఖీశిఖామణులు దమలో నిట్లనిరి.

గీ. కూళజంగంబు వాలారుగోళ్లనిండ, వలపుమందేమొ చల్లి యిక్కలికి నిట్లు
మరులు గొల్పెను గాఁబోలుమాయగాండ్రు, జోగులను నమ్మవచ్చునె సుదతులార.

గీ. ప్రేతభూములఁ దిరుగుచు భూతకోటి, వెంటఁ జనుదేర వెల్మిడి యొంటిఁ బూసి
తోళ్లు బుసకలు నెమ్ములు బెల్లుదాల్చు, జోగులకుమందుమంత్రములే జోలెనుండు.

వ. అని గంగం గమంగొని. 40

గీ. ఏమె నీనెమ్మనాన సిగ్గింతలేక, వానిఁ దిగనాడి పొంగలెదు గానిఁబడుచుఁ
బెద్ద లెన్నంగఁ దగిననీబుద్ధి విడిచి, చిడిపిజంగంబు దా నేమిసేసెనక్కా. 41

గీ. తల్లిదండ్రులు గుఱుపెద్దలును మఱియుఁ, దగినచుట్టంబులును విన్నఁ దప్పుకాదె
చిన్నదానవు నీ విట్లు సిగ్గుమాలి, పలుదెఱంగుల నొరలంగఁ బాడియగునె. 42

క. కటకట పిడికెడుకూటికిఁ, గోటికెలఁ బడి బికిర మెత్తుకొని మనియెడు న
మ్మటుమాయజంగమునకై, యిటువలెఁ గృశియింపఁదగునె యిందునిభాస్యా. 43

గీ. వద్దు మాయమ్మ యింక మంచిబుద్ధిగలిగి, దక్షురప్రజంగమయ్యపైఁ దలఁపువిడిచి
నెమ్మినుండుము శుభములు నివ్వటిల్లఁ, జోగు లెచ్చట నాడెంపుజోటు లెచట.

సీ. కటకట పాఁకటఁ గస్తి నొందఁగ నేల పసఁబట్టి దోశంబు మెసఁగరాదె
యుడతెల్ల బిగిదప్పి బడలి యుండఁగ నేల యగరుగస్తురిగంధ మలఁదరాదె
సొగసెల్ల విడిబాలి వగలఁ గుందఁగ నేల వెలలేనిరవణము లెట్టరాదె
తలయెల్ల జడగట్టి మలిన మొందఁగ నేల తీరుగాఁ గ్రొమ్ముడి దిద్దరాదె

గీ. గట్టివలిపట్టుపుట్టము గట్టరాదె, చెలఁగి కప్పురంపుఁదములంబు సేయరాదె
దావిక్రొంబువ్వుసరములఁ దాల్పరాదె, యువిద నీ కిది యేలాటిరోజ చెపుమ.

చ. చిలుకలఁ గొట్టెదేమి పరిఁ జేసినబోటులఁ దిట్టెదేమి పె
న్వలపులఁ బొక్కెదేమి తలవంచి మదిం గడుఁ జొక్కెదేమి యా
ర్వుల నిగుడించెదేమి కనుబొమ్మలసాచె ముడించెదేమి హా
చిలుకలకొల్కి నీవెడఁగుచిన్నెలు లిన్నియుఁ జెప్పఁ జిత్రముల్. 46

వ. అనిన వారల కాకన్యకామణి యిట్లనియె. 47

క. చెలులార యింతనెగ్గులు, పలుకం [illegible] మనసుని కనయా
చెలువము గలయవ్వలఁ దిక్కి, వలనేతి మీతోడ నింక వాదము లేలా. 48

గీ. వినుఁడు నామాట మీరెల్ల వీను లలర, నలినముఖులార నా ప్రాణనాథుఁ డైన
జంగమస్వామిఁ దెచ్చి యోర్వంగరాని, మదనకీలిఖార్తి మరలించి మనుపరమ్మ.

ఉ. బంగరుపట్టుపుట్టములు భాసురరత్నవిభూషణంబు లి
ప్పొంగఁగ మీకు నిచ్చి పరిపూర్ణకృపామతి నాదరింతు నా
లింగముతోడు నామలుకు లెస్సగ నమ్ముఁడు బోటులార యా
జంగమరాజశేఖరుని జయ్యన నిచ్చటఁ దెచ్చి నిల్పుఁడీ. 50

క. ఇవ్విధము గాకయుండిన, నవ్వల నవ్వలఁ జెనంచి యుండఁజాలోనపా
నవ్వులఁ బెట్టక యూరక, పువ్వారంబోఁడులార పొం డిరువులకున్. 51

మ. కులమెల్ల న్నిరసించి గేలి యిడ నీకోపంబు దీపింప మా
తలిదండ్రుల్ నిలయంబునం దిడక పంతంబారఁ బోఁదోల నీ
చెలికత్తెల్ మతి మీర లంగటను ఛీఛీ యంచు దూషింప నీ
వలతేని న్నగువాని కౌఁగిటను నే వాలంబు గ్రీడించెదన్. 52

వ. అని కనరుగనంబడం బలికిన నళికి చెలికత్తియ లొండొరులమొగంబులు చూచు
కొనువారును, గుజగుజలం బోవువారును, నళిరిమువారును, నిసడించువారును,
నిది మిడిమేళం బనువారును నై యుండి యాలసి కొంతతడవున కించుక గనుమూని
నిదురింపం దొడంగి రాసమయంబున. 53

క. గంగయుఁ గడితప్రవహము వచ్చె, నంగజ మునుంగిడి తడిందిజాతపమున నా
శృంగారవనికి వెళ్లెను, జంగమపుంగవుని వెసగఁజని యా వాఁక త్రై. 54

వ. అట్లు చని వనిం బ్రవేశించి. 55

సీ. కొదుగక గాటంపుఁ బొదరిండ్లదండలఁ గొదకొని సొరిపు వెదకి వెదకి
తిన్ననికపురంపుఁదిప్పలచొప్పుల నిలుచుచు నందంద నెమకి నెమకి
వలపుకొజ్జఁగినీటివంతల చెంతల డాని పద్దెఁగుల రోసి రోసి
పరువంపువలిదాఁకపందిళ్లసందుల సొలయుచు మతిఁజెలిఁ జూచి చూచి

గీ. వలపు లంతంత కుబ్బ నవ్వాన్నకాని
నెందుఁ బొడఁగాననేరక కుంది కుంది
యిందువదన వనీతరుబృందములను
ఆశ లడరంగ నిట్లని యడుగఁదొడఁగె. 56

సీ. చిన్నారివగకాఁడు చెన్నార మీవద్ద నిలిచియుండఁడుగదా నిమ్మలార
సింగారములకుప్ప చెలువొప్ప మీచెండ మొనసియుండఁడుగదా పనసలార
ముద్దుజంగమతేఁడు మరిమీఱ మీపజ్జ మసలియుండఁడుగదా మావులార
నెఱజాణతలమిన్న సీటార మీచెంత దాఁగియుండఁడుగదా దబ్బలార

గీ. యలరువిలుకానిఁదెగడుసోయగము గలిగి
కడిఁదిమీచాయనిగ్గులు కడలఁ బర్వ
జగములెల్లను వలయించుజగమగండు
మీకడకు రాఁడు గద వలిదాఁకలార. 57

క. ఈ దెన్నరానిసొగసుల, నా డెందము గరఁగఁజేసి నలిఁ బెట్టినయా
పోడలతలమానిక మిపు, డీడా పసిడ కీడ కేతేరఁడుగా. 58

క. అన్నన్న కడిఁదివగలఁగా, నన్ను న్వలయించి చనుట న్యాయమె నానిం
గన్నారఁ జూపఁగదవే, పొన్నా నీ కెన్నరానిపుణ్యంబుగదే. 59

క. జగమెల్లను వలయింపఁగఁ, దగుసోయగమున వెలుంగుదంటవిరాళిం
బొగలించి చనియె నానిం, బొగడా గనఁజేయుమీకుఁ బొగడికవచ్చుఁగా. 60

గీ. తలిరువిల్కానిదాడికి వళికి యులికి, పలుదెఱంగుల నినుఁగోరి వలసియున్న
చెలియ నలయింపఁ దగదని తెలిపి వాని, నగుపడఁగఁజేయరే కొమ్మటనఁటులార. 61

వ. అని మఱియును జంగమేశ్వరుఁగురించి యిట్లనియె. 62

ఉ. ఏలర యింతవింతచలమేలర నన్ను మనోభవానల
జ్వాలలవేఁడిమిం బొగలఁ జాలర లేజవరాలరా మదిం

జాలి దివు ల్దగుల్కొనియె జాలము సేయక వేగవచ్చి నా
మ్రోలఁ గనంబడం గదర ముద్దులజంగమరాయ మ్రొక్కెదన్. 63

ఉ. పొంగుచు నీముఖాంబుజము ప్రొద్దునఁ జూచినవేళ దొట్టినో
యంగజుఁ డెంతయుం గుపితుఁడై వెసుదీయక యేఁచఁజొచ్చె న
న్నంగవలం గలంచి యిటురా రెదఁబెట్టెదవేల చాల ని
సంగతిఁ గోరుకొంటిఁగద జంగమరాయవిలాసభాసురా. 64

గీ. అనుచు వనమల్లెఁ ద్రిమ్మరి యందు నెచట, జంగమస్వామిఁ గానక గంగ యలసి
చాల నొప్పారుచాలరసాలసాల, మూలమునఁ గొంగుపఱచి కన్మూసియుండె. 65

క. మరుఁ డప్పు డిందిపరసర, నిరుపమసితోత్పలామ్రశితవిశిఖంబుల్
పొరిఁబోరి వెడవింటఁ దొడిగి, కరిగామినిఁ బింజెపింజె గాఁడఁగ నేసెన్. 66

క. అటువేసిన హా యని యు, త్కటతీలాలక సొలి తెలివి కుసుమాస్త్రనిశా
విటమధుకరహంసపికా, రటములయానిలములఁ గినుక ప్రబ్బఁగఁ బలికెన్. 67

గీ. పార్వతీశంకరులమీఁదఁ బఱచి మున్ను, బన్నమందిన సుద్దిలోపలను మఱచి
యిప్పుడు నామీఁదఁ దొడిగెద విక్షుచాప, మింక నీవేమియయ్యెదో యెఱుఁగరాదు.

క. సోమా నీవును నేనును, గామాంతకుశిరముమీఁదఁ గలసి మెలసి మున్
బ్రేమమున నుందు మిప్పుడు, నామీఁద న్వేఁడిచూప నాయమె నీకున్. 69

సీ. మరుని శంభునికంటిమంట మ్రింగెడునాఁడు తాఱి మీ రేపొక్క దూఱినారు
దర్పకుఁ డభవుచే దగ్ధుఁ డయ్యెడునాఁడు తలఁగి మీ రేయేటఁ గలసినారు
వలరాజు హరునిచే నిలిగిపోయిననాఁడు సురిగి మీ రేకోనఁ జొచ్చినారు
మదనుఁ డీశ్వరునిచే మడిసి పోయిననాఁడు పారి మీ రేలిప్పఁ బట్టినారు
గీ. వాఁడు గ్రమ్మర జీవించి వచ్చినపుడు
సిగ్గులేక కిట్లు వెంబడిఁ జేరినారు
మధుపచక్రాంగపరభృతములయుపవను
లార గణుతింపఁదరమె మీబీర మిప్పుడు. 70

వ. అని యనివారితానంగసంతాపాటోపంబునం బొరలుచుండె నంత. 71

గీ. అత్తగృహమున నక్కడ ననుఁగుచెలులు, త్రుళ్లిపడి లేచి సెజ్జయు నెల్లచోట్లు
వెదకి గంగనుగానక వెఱఁగుమీఱి, వరుస నందఱు శృంగారవనము సొచ్చి. 72

సీ. కందర్పశరబాధఁ గుందుచు నందంద శివశివా యని సద్దు సేయుదానిఁ
బొగలుచు గడితంపుబుడిబుడివేఁడికన్నీటిజాల్ కొనగోర మీటుదాని
నెందు నల్కడువిన్నఁ బొందుగాఁ జెవియొగ్గి పొంచి నల్గడ లాలకించుదానిఁ
బొరిఁబొరి నిలమీఁద బొరలుచు లేచుచు నుసురంచు నిట్టూర్పు లుచ్చుదానిఁ

గీ. నమ్మకపుఁబ్రంపుబల్లపై మాంస్యు పెట్టి, క్రమ్ముతోన పీచువలినాతె మ్మెరలకు
నజ్జలి యొదలాఁక గడనడుమడుకుదానిఁ, జన్నుఁ దన్నియుఁ గాంచి రాచిగురుఁబోండ్లు.

గీ. కాంచి మొల్లన వరి కడుదంచి లోను, జడుపువీరంగఁ బుష్పాడిఁ దడిసి పైచి
మొదవుగపురంపుబరాఁడు నెన్ను పటుఁ బెట్టి, యుండుబింబావలు దాని కిట్టు నిలరి.

ఉ. అమ్మకచెల్లి నీ పెటుంగ యాళిలక్ష్మను మమ్ముఁ బిల్వకే
మమ్ముప మైనవేదనల మున్గుచు నీనపురేయిఁ గోనకున్
నెమ్మది నొంటి రాఁజగునె నీమదిలో ననుకేల లేవె హా
కొమ్మ వచింపఁ జిత్రము లగుసంగవె నీయుకడందిచందమున్. 75

క. చిలుకలు గొరువంకలు గోఁ, యిల అంచలు నెమలిగములు నెడపక యెప్పుడున్
గోలగోలలాడుచు విరహులఁ, నలువఁగ నిప్పునె వనంబు నీకుం గొలుచు. 76

గీ. కొసరి యిట్టి పుష్పాడి కేలఁగొనుచు నొక్క
రొడను గాలూనఁ గందదు బడి దరించు
జోగి జంగాల కిరవైనచోటు గదవె
పడఁతి యిఁక వానిపై జాస విడిచిరమ్ము. 77

గీ. అమ్మ నీయింట సకలభాగ్యములు గలవు, దండ్రి యుండ జీలోని నెన్నఁడగినధనికుఁ
డింకఁ దగచోటఁ గల్యాణ మెంతయుఁ జేయు, వద్దు కావమ్మ యింటికి బుద్ధి గలిగి.

వ. అని యూరడించి నెచ్చెలు లచ్చేడియ నింటికిం దోడ్కొనితెచ్చి యిష్టగోష్ఠి
ప్రకారంబులఁ బ్రొద్దుగడపుచుండి రంత. 79

ఆ. వేగుఁజుక్క వొడిచె విడువక తామ్రచూడంబు లఱచె నిరులడంబు మాసెఁ
దూర్పు దెల్లవారెఁ దోయజమిత్రుండు, వొడవుగొండమీఁదఁ బొలుపుచూపె. 80

ఉ. అప్పుడు బోటినెచ్చెలులు వాలిని బాసపులాగ్రగణ్యయై
యొప్పెడుశంఖదేవుకడ నొయ్యనఁ జేరి కుమారిచందమున్
దప్పక చొప్పడం దెలిపి తా రట నేఁగిన నాతఁ డాత్మలో
ముప్పిరిగొన్నయంగదల మున్గుచు నేమియుఁ దోఁచకుండినన్, 81

గీ. కొంతతడవు విచారించి కూఁతుఁ బిలువఁ, బంచి కూర్చుండ నిడి బుజ్జగించి యొడలు
దడవి ముద్దాడి కొండొకడపునకుఁగు, మారికావాణిఁ గాంచి ప్రేమమునఁ బలికె.

క. అమ్మా నీతలఁ పేమియు, సమ్మతి గాకున్న దిపుడు స్వాంతంబునకే
నిమ్మాట విని కలంగుచు, రమ్మని పిలిపించినాఁడ రయమున నిన్నున్. 83

గీ. తల్లి నీ వేమిగోరినఁ దగిలి సేతుఁ, గాని యిక్కానిపని సేయఁ గాదు సుమ్ము
కేరి మటి యొడ్డమైనఁ గాంక్షింపఁ బోక, చిడపిజంగమువానిఁ గాంక్షింపఁ దగునె.

క. కుల్లమునఁ గలపెద్దలు విని, వెలిపెట్టినఁ గూడి పొత్తు విడిచ్చాడిన హా
తలవంపు లరయ్యేదుంగద, చెలియా యీలాటిబుద్ధి చెల్లునె నీకున్. 85

క. కులమును రూపంబును గల, చెలువుని రప్పించి పెండ్లిసేసెద నీకున్
జలజాక్షి గానిబుద్ధులు, వలదిఁక నామాట వినుము వాలాయముగన్. 86

వ. అనినం దండ్రికి గంగ యిట్లనియె. 87

ఉ. పొంగుచు మూఁడులోకములఁ బూనికతో విహరించి పాపముల్
భంగ మొనర్చుచు న్భువనపావని నా విలసిల్లుజాహ్నవీ
గంగను గాని నే మనుజకన్యను గాను నిజం బతండునున్
జంగమువాఁడు గాఁ డల భుజంగమరాజకలాపుఁ డారయన్. 88

గీ. తండ్రి యిమ్మాటఁ గొంతచిత్తమున సవ్యతింగినది గాక యూరక తిచ్చపడక
యతనిరప్పించి పెస వివాహం బొనర్చు, నిఖిలవాంఛాఫలంబులు నీకుఁ గలుగు.

క. ఇటువలెఁ గాకుండిన నా, నిటలాక్షుని పాదమాన నియమాన మహిం
దటిబలవంతుని నైనను, గటకట నే నంత నొరుని గాంక్షింపుదునే. 90

వ. అనిన సంతసిల్లి శంఖదేవుండు వెండియుఁ గూఁతున కిట్లనియె. 91

గీ. అమ్మ యిమ్మాట నిశ్చయం బయ్యె నేని
నతఁడు నిజమూర్తిఁ జూపించి యఖిలదివిజ
వరములఁ గూడి యింటికి వచ్చె నేని
ప్రేమ దైవార నే నిన్నుఁ బెండ్లిసేతు. 92

క. విను మూరక నిన్నొసఁగిన, జనులందఱు నవ్వఁ గులము సామ్యులు నన్నుం
గనుఁగొని యెగ్గులు పల్కరె, వనితా నీ వెఱుఁగ నట్టివల నీకుఁ గలదే. 93

ఆ. అనిన సంతసిల్లి యప్పుడు గంగాభవాని యభవు నాత్మలోనఁ దలఁచి
కరయుగంబు మోడ్చి స్థిరభక్తి దైవార, వినయసరణి నిట్లు లనుచుఁ బలికె. 94

సీ. సకలలోకారాధ్య సర్వజ్ఞ సర్వేశ గిరిసుతాప్రాణేశ దురితనాశ
భూతభావన పరంజ్యోతిస్స్వరూప మహాదేవ శంకర హరమహేశ
జగదవనాధార నిగమాంతసంచార ఫాలలోచన భర్గ నీలకంఠ
నందివాహన భృంగినాట్యప్రమోద గీర్వాణసంస్తుత్య పురాణపురుష

గీ. నాదబిందుకళామయ వేదవేద్య, చక్రధర బాణభక్తరక్షాధురీణ
సామనోనాథ కైలాసనగనివాస, వేడ్కఁ నవధారు దేవ నావిన్నపంబు. 95

గీ. దేవ మాతండ్రి యగుశంఖదేవుఁ డిపుడు, నాకు నీకును బెండ్లి యొనర్పఁ గోరి
తివురుచున్నాఁడు బ్రహ్మాదిదివిజవరులు, దవిలి గొలువంగ వేవేగఁ దరలిరమ్ము. 96

గీ. శివ నామీఁదఁ బ్రేమంబు నెరయఁ గల్గె, నేని నీకుఁ బ్రియంబు గాలనేని యిప్పుడె
పేర్మి దైవార జాబాలిపాపవిమ్రాప్తి, నిలిచి మామాట సత్యంబు నెరపవయ్య. 97

వ. అని గంగ ప్రార్థింపుచున్న సమయంబున. 98

సీ. హరియు బ్రహ్మయుఁ బురందరముఖ్యదిక్పతుల్ గవిసుధాకరముఖగ్రహపతులును
సనకాదియోగికుంజరులు వశిష్ఠాత్రిమైత్రావరుణిముఖ్యమహామునివరులు
వీరభద్రకుమారభైరవభృంగిరిటాదిప్రమథనాథు లప్సరసలు
గరుడకిన్నరయక్షగంధర్వఖచరగుహ్యక నాగసిద్ధవిద్యాధరులును

గీ. బలసి కొలువంగ నసమవైభవముతోడ, నందికేశ్వరు నెక్కి యానందలీల
సకలలోకాధిపతి యైనసాంబశివుఁడు, దాసకులమౌళిమ్రోలఁ బ్రత్యక్షమయ్యె. 99

వ. అట్లు సాక్షాత్కరించిన దాక్షాయణీవల్లభుం బొడఁగాంచి పులకితాశేషావయవుం డును, నిర్భరానందరసోత్ఫుల్లనేత్రుండును, విస్మయాకులస్వాంతుండును నగుచు దాసకులజ్యేష్ఠుండు సాష్టాంగదండప్రణామంబులు గావించి బహుప్రకారంబుల వినుతించి కృతాంజలి యై యిట్లనియె. 100

గీ. అధవ నాభాగ్యమహిమ శక్యంబె పొగడ, హరిపురందరకమలాసనాదులకును
గనఁబడగరానినిన్ను నేఁ గంటి నిప్డు, పావనం బయ్యె నహహ నావంగడంబు.

గీ. నీచకులయింటి కిప్పుడు నీవు వచ్చి, యొనరఁ గన్వార్థిపై నిల్చియున్నవాఁడ
నేతెఱంగున నిన్ను సంప్రీతుఁ జేసి, యనుపఁ గలవాఁడనయ్య చంద్రోత్తమాంగ.

వ. అని విన్నవించి యొక్కదివ్యమణిమయమందిరంబున విడియించి, సకలబుధబాంధవామాత్యపురోహితసుహృజ్జనంబుల రావించి, శుభముహూర్తంబు నిర్ణయించి, నిజగృహాదికం బలంకరించి తదనంతరంబున. 103

సీ. శుభతూర్యనినదంబు లభినవస్థితి మ్రోయఁ గరదీపికానముత్కరము వెలుఁగ
ద్విజసతీమణులు ముత్తైపు సేసఁబ్రాల్ సల్ల సర్వమునీంద్రు లాశీర్వదింప
గణికానికాయ మగ్గలికనృత్యంబాడ వనజాతముఖులు నివాళు లొసఁగ
వందిమాగధులు కైవారంబు లొనరింప గాయకుల్ గానవైఖరులు నెరప

గీ. మంగళద్రవ్యములఁ గొంచు మతియుఁ బుణ్య
కాంత లరుదేర నత్యంతకౌతుకమున
సకలబుధబాంధవాశ్రితసహితుఁ డగుచు
భవు నెదుర్కొనెఁ గైవర్తపతిభృత్యుండు. 104

వ. అప్పుడు మహాదేవుండు దివ్యదుందుభిధ్వానంబులును, గంధర్వకిన్నరగానంబులును, రంభోర్వశీప్రముఖాప్సరస్సరోజాస్యాలాస్యావధానంబులును, జండీశ్వరప్రపదిత

గద్యపద్యవిధానంబులును, దివిజరక్షప్రవర్తితదేవతరుప్రసూనవర్షంబులును, దేవవిమా
నంబులును, నిరంతరమహోత్సవలీలాముహూర్తపత్రిమధభటసంతానంబులును,
బృందారకసుందరీసందోహ పరివేష్టితచిత్రమణిప్రాసాదంబులును, ననూనంబులై
చెలంగ నందికేశ్వరాధిష్ఠానంబై, యభినవవైభవంబున శంఖదేవునగరు ప్రవేశించి,
యచ్చట వాహనంబు డిగ్గి, వివాహమంటపాభ్యంతరంబు సొచ్చి, సముచిత
పీఠాగ్రంబున సుఖాసీనుండై యున్న సమయంబున. 105

ఉ. అంగన లొక్కకొందఱుఁ బ్రయత్నముతోడ నలంకరించి యా
త్తుంగవివాహవేదికి వధూమణిఁ దోడ్కొని తెచ్చి వేడ్కను
ప్పొంగుచు నున్న వహాఁజసలు భూసురముఖ్యులు నప్పురాంతకున్
గంగకుఁ బెండ్లిపీఁట నిడి కంకణముల్ దగఁ గట్టి రంతటన్. 106

గీ. శంఖదేవుండు దేవతాసార్వభౌముఁ
డగుమహాదేవునకుఁ బ్రియం బలరఁ గాళ్లు
గడిగి తనముద్దుబిడ్డను గంగ నపుడు
ధారవోసె నిలింపబృందములు వొగడ. 107

వ. అప్పుడు. 108

సీ. సిరియును వాణియుఁ జెలఁగి సేసలఁ జల్ల గురుఁడు దొజ్ఞయై లగ్న మరసి తెలుప
హరియును బ్రహ్మయుఁ బెద్దలై పనుల్ సమకూర్ప శ్రుతివాక్యములు వసిష్ఠుఁడు పఠింప
శచియును నరుంధతీసతి నివాళు లొసంగ రంభోర్వశులు వింత రవళి నాడఁ
దుంబురునారదుల్ దొడరి గానము సేయ దేవదుందుభులు మేల్ రీతి మొఱయ

గీ. హర్షమున విశ్వకర్మ దా నంది యిచ్చు, కనకమంగళసూత్రంబు గంగ యురతఁ
గట్టి శుభమొందె ననసూనగరిమ మెఱయ, సకలభువనాధిపతి యైనశంకరుండు.

గీ. హరునితలఁ గంగయును వ, స్త్రరుణశిరంబున హరుఁడును దమిమీఱఁగ వా
విరిముత్తెపుఁదలఁబ్రా లొవ్వసిరి చిఱునగవులు దలిర్ప శివకరలీలన్. 110

వ. అట్లు విధ్యుక్తప్రకారంబున వివాహంబు చాలించి, కంకణబంధంబు వెడలించి యా
న్నంత నొక్కనాఁ డొక్కశుభముహూర్తంబున. 111

సీ. ఘనసారహిమనీరగంధసారమసారమృగనాభికామోదమేదురంబు
మణిమయపర్యంకమంజూషికాసాలభంజికాపుంజవిభ్రాజితంబు
తపనీయముక్తావితానకళావికావ్యజనదర్పణచామరావృతంబు
కాలాగరుదశాంకకాళికసాంబ్రాణికాధూపవాసనాగంధిలంబు

గీ. వీటికాపేటికాజాలవిలసితంబు, కజ్జలకరండమండలాఖండరత్న
దీపసంతానదీపితోద్దీపితంబు, నైనయొకకేళికాగృహాభ్యంతరమున. 112

క. మదనవిభంజనుఁ బతిగ న్మదహృదయాంబుజమునఁ దగుచు మహిళామణికై
యెదురెదురు చూచుచుండఁగ, మదనరిపు లోకకంటకరిపు దమందప్రేమన్. 113

గీ. బాలికామణిఁ గైసేసి పడఁతులెంతె, చెలిమితోఁ దోడుకొని వచ్చి యుంచువారి
యెదుటఁ గడియించి తమ్ములం బొసఁగఁజేసి, చనిరి సన్నసన్న నాశంభుఁ డప్పుడు.

గీ. చిగురుఁబోఁడిని సెజ్జపైఁ దిగిచి బుజ్జ
గించి కౌఁగిటఁ జేర్చి కోర్కెలు దలిర్పఁ
గామశాస్త్రోక్తనియతి నక్కంజముఖిని
రతులఁ గరఁగించి సుఖలీలఁ గ్రాలుచుండె. 115

వ. అట్లు నవోఢాసంగమసౌఖ్యానుభవలీలావైభవంబునం జెలంగుచుఁ, గొన్ని వాసరంబు లచటనుండి, యంతట నొక్కనాఁడు యథాస్థానంబునకు వేంచేయ నుద్యోగించి, మహాదేవుండు శంఖదేవున కత్తెఱం గెఱింగించిన నతం డిట్లని విన్నవించె.

క. దేవా నాకుల మెల్లను, బావనమై వెలసె భక్తపాలన విద్యా
ప్రావీణ్యం బేర్పడఁగా, నీ విచ్చటి కరుగుదెంచి నిలుచుటకతనన్. 117

గీ. దేవ మాయింట నెప్పుడు నీవు నిలిచి, యుండవలె ననుకోర్కె లో నుండు నాకు
వెలితి నిమ్మాట మీతోడ విన్నవింప, నింక మీచిత్త మెట్టిదో యెఱుఁగనేర. 118

క. మా కిటు నీ వల్లుఁడవై, పెంకెటుగతి నిలిచియున్న భాగ్యంబునకున్
లోకు లెఱుంగఁగ నన్నుం, జేకొని ధన్యునిగఁజేయు సితకరమకుటా. 119

ఆ. అనిన మెచ్చి శంభుఁ డటులె నీదివ్యాజ్య, లాపహారలింగరూపి నగుచు
నీగృహమున నుండు నిశ్చలభక్తితో, నన్ను గొలుచుచుండు నయవిచార. 120

వ. అని యతండు గోరినట్లనె కృపఁజేసి మన్నించి యతని నచ్చట నుండ నియమించి
మహోత్సాహంబున. 121

గీ. అభవుఁ డప్పుడు దివ్యదుందుభులు మొఱయఁ
బ్రమథవరులును దివిజులు బలసి కొలువ
గంగతోఁగూడి వృషరాజగమనుఁ డగుచు
లీల వేంచేసెఁ గైలాసశైలమునకు. 122

ఉ. అంతకమున్న నారదమహామునివర్యుఁడు వెండికొండ కే
కాంతముగాఁగ నేఁగి గిరికన్యకఁ గన్గొని యంబ శూలి దా
నంతసమొప్ప గంగ యనుజాతిరికన్నియఁ బెండ్లియాడి నీ
చెంతకు వచ్చుచుండె నిదె చెప్పితి నీకు సవిస్తరంబుగన్. 123

క. అని దివిజమునివరేణ్యుఁడు, వినిపించి యథేచ్ఛ జనిన విస్మయ మొదవన్
మనమున హిమవద్భూధర, తనయ దిగులొంది తద్దఁ దలఁకుచు నుండెన్. 124

సీ. అంతట శంకరుఁ డఖిలామరుల యథాస్థానంబులకుఁ బంచి సరభసముగ
గౌరికి వెఱచి యాగంగను జడలలో నిడుకొని నగరున కేఁగుటయును
గౌరకౌరతోడ నక్కుధరేంద్రనందన తలుపులు బంధించి చల మెలర్ప
మీనాంకదమనుని లోనికి రాకుండ నతికఠినోక్తుల నాడుచున్న

గీ. మదిఁ గలంగి పురారి యమ్మధురవాణి, కిట్టు లని పల్కె నహహా నీ కిట్టికినుక
యేల నామీఁదఁ బొడమె నే నేమితప్పు, సేసితి వచింపఁగదవె నా చెంత నిపుడు.

క. భక్తపరాధీనుఁడ నే, భక్తుల వరయంగఁ గోరి ప్రతిదివసము నా
సక్తిని దిరుగుచు నుండుదు, వ్యక్తావ్యక్తుండ నగుదు వనజాతముఖీ. 126

వ. కావున నాకుం దప్పుగా విచారించి కవాటబంధనం బొనరించు టుచితంబె
యనిన నతనికి భవాని యిట్లనియె. 127

గీ. ఎచటి కేగితి విందాఁక నెచట నుంటి, వెవ్వఁడవు నీవు నీ తెఱం గెఱుంగఁ
గ్రొత్తపెండిలికొడుకులాగునఁ గడింది, సొగసు గైకొనియున్నావు చూడ నిపుడు.

గీ. తివిరి కామాంధకారివై తిరుగుచుంటి, నేను నీ జాడ యించుకయు నెఱుఁగరాదు
తెలియఁజెప్పు మటన్న నద్దేవితోడ, నిందురేఖాశిఖామణి యిట్టులనియె. 129

క. పర్వేందువదన వినుమీ, సర్వజ్ఞుఁడ నహహ మేలు సర్వజ్ఞునిపై
నుర్విని జను లెవ్వారు న, ఖర్వమతిం దలఁగి పోవఁగద పరికింపన్. 130

గీ. నీలకంఠుండ నే నూరునీలవేణి, నీ చెలిమిఁ గోరుకొని వచ్చి నిలిచినాఁడ
నార కమ్మ నీలకంఠుఁడ వైతివేని, కేకి వీవగుదు వేగంబె గిరికిఁ జనుము. 131

క. శ్రీడాకిరాతుఁడను నేఁ, జేడియ యటులైన నీవు జింకలు పులులుం
గ్రోడంబులు గలయడవికిఁ, బోడిమితో వేఁటలాడఁ బొమ్మా నెమ్మిన్. 132

సీ. అబల నేఁ బశుపతి నహహ నీ వట్టైన నాలమందకు నింకె యడరఁ జనుము
స్థాణుఁడ నేను గంజాతాక్షి యబ్బబ్బ మోడు మాటాడుట చూడ మెంచఁ
బురసంహారుఁడ నేను బొలఁతి నీ వట్టైన మావీట నుండక మరలి పొమ్ము
పన్నగధరుఁడను బడఁతి నే నట్టైనఁ బడిగె లెత్తుచు నూళ్లఁ బడి తిరుగుము

గీ. భూతనాథుఁడ నేను బూఁబోఁడి యట్టు, లేని నల ప్రేతభూతముల కేగు మిపుడె
కుటిలకుంతల నే మహానటుఁడ నట్టు, లైనఁ బ్రభువుల కడ కేఁగి యాడు మెలమి.

క. చిగురాకుఁబోఁడి వినుమీ, నగవాసుఁడ నట్టులౌదవినఁ బెక్కులతో
గగనమున కెగసి చెట్లను, జగత్స్థితి నిలుపఁబోక చనుమా వేగన్. 134

గీ. విను విరూపాక్షుఁ డను నేను వనజవదన, యహహ బుధులు విరూపాక్షుఁడైనవానిఁ
జూడరాదనితలఁచుగ నాడుచుండ్రు, తొలఁగి వేంచేయుము మీరె పెక్కుపలుకులేల.

గీ. అనుచుఁ దానాడుమాటలకగతనూజ, హాసఁగల్పించియుత్తరంబొసఁగుటయును
దలఁకి యాప్రాంత్య శిశిరధామముఖికిఁ, గాలకంఠుండు నమ్మికగా వచించె. 136

గీ. తెలియ నే నేమి పాపంబు నెఱుఁగ నివ్వు, వట్టికప్పులు నామీఁదఁ గట్టి యిట్లు
గలఁక నొందింపనేల యాగ్రహము మాని, వినుము నామాట యొక్కటి వీనులలర.

సీ. నవఁబోఁడి నామాట నమ్మకుంటివేనిఁ జెనకి బెబ్బులివాఁతఁ జెయ్యిడియెద
గట్టిగాఁ బెనుబాముఁ బట్టి యాడించెద విషమైన మింగెద వెఱపులేక
కొదుగక వడిఁ బెద్ద గుడి సొచ్చి నిలిచెద నవనీల గోపసం బంటుకొనెద
వంకిలి లేకుండ నగ్గి ధరించెదఁ బట్టుగా ద్విజరాజు ముట్టుకొనెద

గీ. మఱియు నే బాసరైన నేమునుఁ జేతుఁ, గాన నింక నీతలంపులో మాని మాని
శశిరోమణి నన్ను మన్నింపు మిప్పు, డెలమితోడుతఁ గదియించి యేలుకొనుము.

గీ. అనిన నంబిక యొక్కింత యాత్మ నలరి, యారసికట్టి బాసలు నచ్చివచ్చుఁ
బలుకు తేటికి రమ్మని తలుపుదీసి, పిలుచుటయు నేఁగి యతఁ డొద్ద నిలుచుటయును.

గీ. ఆతనిసంభోగచిహ్నంబు లరసి చూచి, పార్వతీదేవి యిట్లనిపల్కె నహహ
యిప్పుడే నేమి పాపంబు నెఱుఁగనంటి, వెచటి పీచిన్నలో నాకు నెఱుఁగఁ జెప్పుమ.

క. పసుపును గుంకుమగంధము, నసవంబక నిదుమేన నట్టువదలి యే
బిసరుహముఖి యంటించెనొ, కసరక నాతోడ నిపుడు గట్టిగఁ జెపుమా. 141

వ. అనిన భవుం డిట్లనియె. 142

క. విను మానిని జనులందఱు, వెనుకయ్యను బూజసేయ వెస నాతఁడు నన్
జెనఁగి కవుంగిటఁ బొదవినఁ, దనువున నవి యంటుకొనియెఁ దప్పే నాకున్.

గీ. కాలకంధర నీమోవిగంటు లేమి, కారణంబునఁ బొడమె నా గౌరి వినుము
మరునితోడ నెదిర్చి సంగర మొనర్చు, తఱిని గోపించి కీరంబు గఱచెఁ జుమ్ము.

క. హాటకగిరిధర నీమెయిఁ, గాటుక యంటిన దదేమికారణ మబలా
కాటుక కాదిక లత్తుక, గాటపుగరళప్రభావికాసము సుమ్మీ.

క. మే లెంతటి నెఱజాణవో, బాళిగ దత్తురములాడి వంచించెదవో
బాలేందుజూట నీమెయిఁ, బూ అంటుకయున్న వేల పొంకక చెపుమా. 146

గీ. భామ విను మున్ను శ్వేతుఁ డన్భక్తవరుఁడు, వెలవెలందికిఁ బూల్గాంచు వెడలు నెడల
గొన్ని మహిమీఁద వ్రాలినఁ గోరి వాఁడు, నాకు నర్పింప నవి యంటి నాటుకొనియె.

క. పన్నగరాజాంగద నీ, కన్నుల కెఱుపేలగలిగె గౌరీభక్తుల్
నిన్నర్ధరాత్రి వఱకు, నన్ను జాగరణ మునిచినం బొసఁగె నిటుల్. 148

గీ. అంచు నిరువురు నిటు భాషింపుతఱిని, నిటలకంఠుండు మోహంబు నిలుపలేక

సర్వమంగళీచరణకంజములమీఁద, వ్రాలె నన్నుద్ధరింపవే వనిత యనుచు 149

క. వ్రాలినఁ గనుఁగొని గిరిసుత, మేలహహా జాణ వగుదు మెచ్చితి నిన్నున్
లే లెమ్మనుచుఁ గవుఁగిటఁ, గీలించి విభునిమనోజకేళిం దేర్చెన్. 150

వ. అట్లు భూమహేశ్వరు లన్యోన్యానురాగంబు లినుమడింప నఖండమహావైభవంబు
నఁ బ్రమోదింపుచుండి యొక్కనాఁడు. 151

క. వేడబ మొప్పఁగ నెత్తం, బాడుచు నున్నంత గిరిజయాటకు లోనై
యోడి శివుఁ డూరకుండినఁ, గ్రీడామోదమున గౌరి కిలకిల నవ్వెన్. 152

వ. అప్పు డమ్మహాదేవియౌద్ధత్యంబు సహింపలేక శివజటాగ్రంబున గంగ తొంగి
చూచిన దానిం గనుంగొని భవాని శంకరుని మొగంబు చూచి యిట్లనియె. 153

గీ. ఏమి పాపం బొకింత నే నెఱుఁగనంటి, వహహ యీకెం జడలలోన నడఁగి తొంగి
తొంగి చూచుచు నున్న దేధూర్తసతియొ, దానిచందంబు తెలుపుమా తడయ కిపుడు.

క. మును దారుకావనంబున, మునిదారల భ్రమలఁ బెట్టి మోహింపఁగఁ జే
సినమేటివన్నెకాఁడవు, నినుఁ జెప్పఁగ నేల యింక నేఁడు కృపాంకా. 155

క. భిల్లాణరాజకూరిమి, యిల్లాలై కడిఁదిహోయల నింపొందినయా
చెల్లాంబం గామించిన, బల్లిదుఁడవు నీహొరంగు పలుకం దరమే. 156

గీ. సురలు నసురులు నమృతంబు సరుదుకొనఁగ, లేక పోరాడుచోఁ జక్రిలీల నొక్క
నెలఁతయై పంచి యిడుచున్న నీవు దాని, వెంటఁబడి పర్వలెత్తవె వేడబమున. 157

వ. అని మఱియు నిట్లనియె. 158

ఉ. అక్కట నీవు నన్నిటుల నారడిఁ బెట్టి కలంపఁ జూచుటల్
నిక్కముగా మదిం దెలియనేరక యూరక మోసపోతి నిం
కెక్కడిసత్యశౌచములు హీనకులంబు వెలందిఁ బెండ్లియై
డక్కఁగ నెత్తిఁ బెట్టుకొని టక్కులు వల్కెద వేమిచెప్పుదున్. 159

గీ. తివిరి నామీఁద నొక్కతె దెచ్చి యిపుడు, లేదు లేదని బొంకుపల్కెద వయారి
దానిఁ గ్రిందికి దించి నాదట్టి నిల్పి, మాటలాడించుమా యింక మఱుగు లేల. 160

క. తగులమి యొకచోఁ దక్కరి, వగ లొకచోఁ దెరయఁ జెలులు వంచింతురు గ
ట్టిగ నెట్టిబాసచేసిన, మగవారిని నమ్మరాదు మాట లికేలా. 161

వ. అని పలుకుచున్న సమయంబున. 162

క. నిగిడెడు కొరకొరతోడన్, మొగ మించుక చేవురింపఁ బోణిమి నబ్రం
బుగ నగభవునిగడితేఁపు, సిగలోపలనుండి గంగ చివ్వున నుఱికెన్. 163

వ. అప్పుడు భవాని దానిం గనుంగొని యిట్లనియె. 164

క. ఎక్కడిదానవె నీ వెవ్వ, రక్కజమున నాప్రాణేశునోఁదలఁ దాల్పఁ బెం
పెక్కఁగ వచ్చితివి యిప్పుడు, చిక్కునఁ జిక్కితివి బుద్ధి చెప్పెదఁ జుమ్మీ. 165

క. నీ వెక్కడ నే నెక్కడ, భావజహరుఁ డిచట నోని పరఁగంగ నీకె
గావర మడఁగి పటాలున, నేఁడే కనుఁగొందు నిలుము వెలనడి పొమ్మా. 166

క. పోకుంటివేని నన్నుం, గాకానులపంక్తిఁ ద్రుంచి కాకోల్పత్రములన్
దీక్షాలిపి ప్రోలు వెడలఁగ, నాకంటులఁ జూడి చెలంగుచు చూలుకొనంగన్. 167

వ. అనినం బార్వతీదేవికి భాగీరథి యిట్లనియె. 168

గీ. అక్కరో యిట్టిమాటల నాడఁదగునె, నిత్య శంభునిఁ గోరి మున్ను విధమున
వచ్చి చేకొనియున్నానొ వాలెముగను, నేను నటువలె వచ్చినదానఁ జావ్వే. 169

క. చిగురాకుఁబోఁడ్లకెల్లను, మగఁ డేమారగను మోటిమున్నువతోడన్
నగమేన నిల్చుకొన్నను, నిగలో నిడుకొన్నఁ జెల్లుఁగదమ్మా. 170

వ. అనిన భవాని దాని కిట్లనియె. 171

క. మే లహహా యెంతటిగ, య్యాళివి చేరినటులుండ కంచెదవు కడుం
గూళికి వచ్చినయాతఁడు, వాలికిఁ బట్టినక్రియ న్విపర్యాసముగన్. 172

ఆ. అడుగునిలుపనీక నడికొట్టుచుఁ ద్రొచ్చు, నింగిముట్టి మిగులఁ బొంగెదేమి
గట్టివాతనంబు గనఁబడనాడెనె నీ, నిలువు నిరుగ్గాను నిచువాల. 173

వ. అనిన గంగ యిట్లనియె. 174

ఆ. పెద్దదాన ననుచుఁ బెళపెళ నార్చెదు, జగము లెల్ల మ్రింగఁజాలునట్టి
సత్తిరూపు వాని జడిపింపవచ్చెదు, కినుక నిగుడ నీవు గిరితనూజ. 175

వ. అనిన హైమవతి యిట్లనియె. 176

గీ. నిచ్చనిచ్చలుఁ బంకంబు నివ్వటిల్లఁ, గోరి మితిలేని జలచరకోట్లలోన
నడచుకొనియుండు చెనటు వయారి నీవు, నన్ను నెదిరింప నెట్టిదానవె తుటారి. 177

ఆ. వక్రగతులచేత వాలెంబుఁ బెక్కుత్రోవ, ల వెలుంగుచుండి కలఁక నిగుడఁ
దూటి మొరపెదేమి దుష్కీర్తి బొడవి నీ, భ్రతుకు బైలుగాను పలువదాన. 178

క. అనిన జాహ్నవి గిరిసుతఁ, గనుఁగొని యిట్లనియె నీవు ఘనుఁరాలవె మేల్
మును చండికవై యొకకొ, ఱ్ఱెను పోతును జంపి దానిహితమతిఁ గొనవే. 179

గీ. సకియ యూరూర జేశదేశములఁ బెద్ద, సత్తివై నిల్చి కూళ్లను కాకములను
గోళ్లు గొరియలు గుగ్గిళ్లు కుడుము లట్లు, దనివిసన మెక్కెడుపుబద్దరివి గదవె.

వ. అనిన నంబిక యిట్లనియె. 181

గీ. ఓసి గంగ యొయ్యారి యింతరోస మేల, చెడుగుజాలారి వానింటఁ జొడమి బిట్టు
చేఁప జెల్లలు దిని మేను చెందకున్న, పరికెవు నీవు నాతోడ సరియె చెపుమ.

వ. అనిన భాగీరథి యిట్లనియె. 183

గీ. అప్పరో యింక నిగుట్టు చెప్ప నేల, కల్లు గంజాయి నంజాడు నెల్ల ద్రాగు
బాలిగాఁ దిను కడజాతివానియింటఁ, బుట్టితివొ లేదొ చెప్పుమా గట్టిగాను. 184

వ. అని యిత్తెఱంగున నిరువురు వాదించుచున్న సమయంబునఁ గాత్యాయనీదేవి మహా
దేవుని మొగంబు సూచి యిట్లనియె. 185

గీ. అకట సామీఁద నీవిప్పుడొక తెఁ దెచ్చి, వాద మొడవించి యిటులఁగని వానిఁ బోలెఁ
జామమున్నాఁడ వింక నీచోద్య దెలిస్వనంచుఁ గోపించి చనుచున్న నళికి హరుఁడు.

గీ. వనితపదపద్మములమీఁద వ్రాలి నేను, దప్పసేసితి లోఁగొమ్ము దయ దలిర్ప
నిందుముఖి యింక నెఱఁతుక లెందరున్న, నీవు పట్టంపుదేవివి గావె చెపుమ. 187

వ. అని బుజ్జగించి గాఢాలింగనంబు గావించి గంగచేత భవానికి మ్రొక్కించి
వారిద్దఱిం గనుంగొని యిట్లనియె. 188

ఆ. ఒక్కచోటఁ బుట్టి యొక్కనిఁ జెంది మీ, లోన మీకు వైరమూని యిట్లు
పోరొనర్ప నేల పొలఁతుకలార మీ, రొద్దిమిఁ గూడియుండుఁ డింక. 189

క. అని నగసుత నర్ధాంగంబున జాహ్నవి నుత్తమాంగమున నిడి కమలా
సనముఖ్యులు గొలువఁగ శివుఁ, డెనయొదవ నీవి జగము లేలుచు నుండెన్. 190

సీ. గడితంపుముప్పన్నెకడిఁదిముప్పటయును బసమిఁ బంగారుపట్టుచేల
రుచిరాభినవచారురుద్రాక్షమాలికల్ మరువైనహారుమంజిముత్తెసరులు
భువనాభిరామవిభూత్యంగరాగంబు సారకౌశేయరపటీరచర్చ
భూరిశోభాకీర్ణభుజగభూషణములు మణిమయతపనీయమండనములు

గీ. పాండురారుణవర్ణవిభ్రాజమాన, గాత్రమును గల్గి శృంగారగరిమ నలరు
నర్ధనారీశ్వరేశ్వరుఁ డభవుఁ డిందు, మౌళి భక్తాళి ననయంబు మనుచుచుండు.

గీ. అనుచు భీష్ముండు పాండుపుత్రునకు గంగ
కథ రచియింప నలరి యాపృథుబలుండు
నిటలలోచనుఁ దలఁపున నిలిపి మ్రొక్కి
యతితరామోదహృదయుఁడై యలరుచుండె. 192

గీ. శాలివాహనశకవర్షసంఖ్యవసున, వాంగశశిసంజ్ఞ నలరుధాతాబ్దమునను
దగ రచించినయీకృతి ధరణియందు, నాసుధాకరతారార్కమగుచు నుండు.

క. వినుఁ డీకృతి ముప్పదియొక, దినమునకుం జెప్పినాఁడ దేవునియాన౯

జను లెన్నఁ గుక్కుటేశ్వరు, ఘనకరుణాదృష్టివలనఁ గవివరులారా. .. 194

క. ఈకథ చదివిన వ్రాసిన, బ్రాకటముగ విన్న జనులపాపము లడఁగున్
జేకురు సకలసుఖంబులు, శ్రీకంఠుని కరుణచేత సిద్ధము గాఁగన్. 195

ఆశ్వాసాంతము.

చ. అరిబలదర్పశోషణ మహాహివిభూషణ సత్యభాషణా
సరసకృపానిరీక్షణ విచక్షణరక్షణ పుణ్యలక్షణా
హరిముఖనిర్జరావన విషాగ్నినిషేవన విశ్వభావనా
సరసిరుహాక్షసాయక లసత్ఫలదాయక లోకనాయకా. 196

తోటకవృత్తము.

శివశంకర శాశ్వత శిష్టరతా, భవభర్గ సమాశ్రిత భక్తహితా
దివిషజ్జనసేవిత ధీమహితా, వివిధాగమవందిత విశ్వనుతా. 197

మాలినీవృత్తము.

ప్రముదితమునిజాలా భక్తలోకానుపాలా
శమసమదవిభంగా చారుగంగోత్తమాంగా
ప్రమథగణసనాథా పార్వతీప్రాణనాథా
కుముదహితకలాపా కుక్కుటాధీశరూపా. 108

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధ సరసకవితా సామ్రాజ్యధురంధర, ఘనయశోబంధుర, కౌండిన్యసగోత్ర పవిత్ర, కూచిమంచి గంగనామాత్యపుత్ర, సకలసంస్కృతాంధ్రలక్షణకళాకౌశలాభిరామ తిమ్మకవి సార్వభౌమ ప్రణీతంబైన శివలీలావిలాసంబను శృంగారరస ప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

శివలీలావిలాసము సమాప్తము.

ఆంధ్రగ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది ...	0	8
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము ...	0	12
తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు ...	0	2
భాస్కరరామాయణము, చక్కనికూర్పు, అత్యుత్తమప్రతి ...	4	0
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము ...	0	8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు, లక్ష్మణకవికృతము	1	4
నిర్వచనోత్తరరామాయణము, సాధారణప్రతి ...	0	12
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు,	2	4
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనిక్రొత్తకూర్పు ...	3	8
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైన పద్యము, కవనము బిక్కిలిసొంపు, పీఠిక అతివిపులము ...	5	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కగ ముద్రితము	0	10
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి ...	1	4
మార్కండేయపురాణము, మారనకృతము ...	1	12
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రించియున్నాము ...	2	0
వసుచరిత్రవిమర్శనము, శ్రీ చివసీతారామస్వామిశాస్త్రి కృతము. అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు. ...	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు ...	3	8
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలు కాగితములమీఁద చక్కఁగ మరల ముద్రించియున్నారము ...	3	8
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	10
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠికవిపులము ...	2	8
కళాపూర్ణోదయము, దళసరికాకితములు ...	2	4
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ...	2	4
శృంగారనైషధము, శ్రీనాథకవిది, క్రొత్తకూర్పు ...	1	0
హరవిలాసము ...	0	12
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు ...	1	8
సారంగధరచరిత్రము, చేమకూర. వేంకటకవికృతము ...	0	8
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర ...	1	8
నరసభూపాలీయము, అట్టబైండు ...	0	10
విజయవిలాసము, చేమకూర వేంకటకవిది ...	0	8

	ప్రతి 1-కి రూ.	అ.
రంగరాయచరిత్ర, దిట్టకవి, నారాయణకవిప్రణీతము	0	8
రామాభ్యుదయము, అయ్యలరాజు, రామభద్రకవికృతము	1	4
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము	0	4
శివలీలావిలాసము, కూచిమంచి. తిమ్మకవికృతము	0	6
బసవపురాణము, పిడుపర్తి. సోమనాథప్రణీతము	2	4
చెన్నబసవపురాణము, పాపకవికృతము	1	2
పారిజాతాపహరణము, మేలుప్రతి	0	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	0	12
రసికజనమనోభిరామము	0	12
రాజశేఖరవిలాసము	0	8
సహస్రకంఠరామాయణము	0	14
బిల్హణీయము, చక్కనికూర్పు	0	8
వైజయంతీవిలాసము ,,	0	8
రుక్మిణీపరిణయము ,,	0	8
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము	0	8
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము	1	4
తారాశశాంకవిజయము, చక్కనికూర్పు	0	12
హంసవింశతి, నారాయణామాత్యప్రణీతము	0	14
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ వెంకమ్మది, చక్కనికూర్పు	1	0
రాజయోగసారము, ద్విపద	0	4
పంచతంత్రము, నారాయణకవికృతము	0	12
సీతారామాంజనేయసంవాదము, సటీక	3	8
జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు	1	0
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగడ, క్రొత్తకూర్పు	0	12
వైశ్యపురాణము	1	4
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము	0	10
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము	0	12
అనంతుని ఛందస్సు, ఛందోదర్పణము	0	14
వేమనపద్యములు, చక్కనికూర్పు	0	6
భాగవతసప్తమస్కంధము, సాధారణప్రతి	0	6
సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు	1	4

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

బాలగంగాధరతిలకుగారి చరిత్రము, ప్రతిమతో
శ్రీ గోపాలకృష్ణగోక్లే జీవితము ,,
శ్రీ మహాదేవగోవిందరానడే జీవితము ,,
మైరావణచరిత్ర, చక్కనికూర్పు
ఈసపునీతికథలు, క్రొత్తకూర్పు 1-వ భాగము
డిటో 2-వ భాగము
కనకాభిషేకము, శ్రీనాథచరిత్రమున లనుక
శివాజీచరిత్ర
శ్రీ రామానుజాచార్యచరిత్ర
స్వామిరామతీర్థ జీవితము
శాలివాహనచరిత్ర
శ్రీ బుద్ధచరిత్రము
అరేబియను నైట్సు కథలు
హైపాలియను చరిత్రము
అస్తమయము, నవల
సోదరినివేదిత జీవితము
కేమక్క—పగటిచుక్క—కథలు
మర్యాదరామన్న కథలు
జార్డుక్రొవు జీవితము
శ్రీ గురుజాడ, శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు
మనోహరి, నవల, టి. యస్. రామశాస్త్రిగారిది
లాలాబాయి ,,
రాజర్షి, రవీంద్రనాథఠాకూరిగారి బంగాలీ నవలకు తెనుగు
షేక్స్పియర్ నాటకకథలు
పర్ష్యావినోదకథలు
తారాబాయి, చక్కనినవల
ఆనందమఠ, నవల,
దుర్గేశనందని, నవల
ఐవన్హో, నవల, క్రొత్తకూర్పు
మదాలస ,,
సుజనరంజని ,,
[illegible]షిపార, చరిత్రవిషయకమగు నవల
ఉన్మాదిని ,,
గాంధారాణి ,,
లీల ,,

		ప్రతి 1-కి రూ.	అ.
శ్రీ శంకరాచార్యచరిత్ర	...	0	3
శ్రీ వేమనయోగి జీవితము	...	0	2
దాదాభాయినౌరోజీచరిత్ర	...	0	2
శ్రీ కరంచంద్ గాంధిజీవితము	...	0	4
శ్రీ గైక్వారు గారి జీవితము	...	0	2
వివేకానందస్వామిజీవితము	...	0	2
శ్రీ కృష్ణదేవరాయచరిత్ర	...	0	3
భోజునికథలు	...	0	8
విక్రమార్కునికథలు	...	0	5
భేతాళునికథలు	...	0	8
పరమానంద శిష్యులకథలు	...	0	3
వైద్యులకథలు	...	0	4
తాతాచార్యులకథలు	...	0	6
నలుగురుమంత్రులకథలు	...	0	4
అయిదుగురు దొంగలకథ	...	0	6
ఆంధ్రద్రావిడబాలశిక్ష, అరవ మభ్యసింపదలచు ఆంధ్రులకు మిక్కిలి యుపయోగము	...	0	3
బాలవ్యాకరణము, చిన్నయసూరి గారిది	...	0	12
వాసుదేవమననము, వచనము, మంచిఅచ్చు	...	0	10
ఆంధ్రకన్నడబాలశిక్ష	...	0	3
హింది ఇంగ్లీషు బాలశిక్ష	...	0	4
హిందీ తెలుగు బాలబోధ	...	0	3
వెంకయ్యవ్యాకరణము	...	0	4
అద్వైతసంగ్రహము	...	0	3
ఆంధ్రశబ్దచింతామణి, సటీక	...	0	8
ప్రౌఢవ్యాకరణము	...	0	12
క్షేత్రయపదములు	...	0	14
శబ్దార్థచంద్రిక, శ్రీ మహాకాళి సుబ్బారాయకృత ఆంధ్రనిఘంటువు	...	8	12
నీలగిరిపాటలు, శ్రీ గురజాడ అప్పారాయకృతము	...	0	6
రామదాసుచరిత్ర, చక్కనికూర్పు, మంచికాగితములు, ఇందు శ్రీ రామదాసుగారి ప్రతిమకూడ కలదు	...	0	12
అధ్యాత్మరామాయణకీర్తనలు	...	0	10

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.